RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 40 | గురువారం, మార్చి 07, 2024 | పేజీలు : 4

### డిఎస్పీల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి

హైదరాబాద్: రాష్ట్రంలో పనిచేస్తున్న పలువురు డిఎస్పీ లను బదిలీ చేస్తూ డిజిపి రవిగుప్త బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఒకే పార్లమెంటు పరిధిలో గత నాలుగేళ్లలో మూడు సంవత్సరాల పాటు పని చేసిన వారిని బదిలీ చేయాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో పెద్ద ఎత్తున బదిలీలను చేపట్టారు. ఇటీవల ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టిన ప్రభుత్వం గత వారం రోజుల్లో మూడుసార్లు డీఎస్పీ లను బదిలీ చేశారు.

## అమేథీ నుంచి...

# రాహుల్ గాంధీ పోటీ


అమేథీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒకరు వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథీ నుంచి పోటీ చేసి బిజెపి అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో ఓటమి పాలైన రాహుల్ గాంధీ అంతకుముందు 2002 నుంచి వరుసగా ఈ స్థానంలో గెలుపొందుతూ వచ్చారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపి అమేథీ తిరిగి వచ్చిన కాంగ్రెస్ జిల్లా అధ్యేఉడు ప్రదీప్ సింఘాల్ బుధవారం నాడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ అమేథీ నుంచి పార్టీ అభ్యర్థిగా రాహుల్ పోటీ చేస్తారని చెప్పారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ఆయన తెలిపారు. 2002 నుంచి 2019 వరకు అమోథీ లోక్‌సభ నియోజకవర్గానికి రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో అమేథీలో ఓటమి పాలైన రాహుల్ కేరళలోని వయనాడ్‌లో గెలుపొందారు. కాగా..ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ మధ్య ఎన్నికల ఒప్పందం కుదరడంతో అమేథీ, రాయబరేలి స్థానాలను కాంగ్రెస్‌కు ఎస్‌పి కేటాయించింది. రాహుల్ గాంధీ, అదే సమయంలో, 2019లో భారతీయ జనతా పార్టీకి చెందిన స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ యొక్క ఇతర ఉత్తరప్రదేశ్ బలమైన పట్టు – అమేథీకి తిరిగి రావచ్చు. గాంధీ తన ప్రస్తుత సీటు అయిన కేరళలోని వయనాడ్ నుండి కూడా



పోరాడతారుబీ ఇక్కడ విజయం అతనికి గత ఎన్నికల తర్వాత లోక్‌సభ హెూదాను నిలుపుకునేలా చేసింది. ఆ ఎన్నికల్లో యూపీ లోక్‌సభ స్థానాన్ని గెలుచుకున్న ఏకైక కాంగ్రెస్ నాయకురాలు ఆమె. సోనియా గాంధీ లోక్‌సభ నుండి రాజ్యసభకు మారడం – ఆమె రాజస్థాన్ నుండి ఎన్నికయ్యారు – సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ నాయకత్వంలో మార్పును సూచిస్తుందని భావించారు. ఆమె అలా చేస్తున్నప్పుడు, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మూడు సార్వత్రిక ఎన్నికలలో మినహా మిగిలిన అన్నింటిలో గాంధీ కుటుంబ సభ్యుడు గెలుపొందిన రాయ్‌బరేలీ ఓటర్లకు ఆమె భావోద్వేగ విజ్ఞప్తి చేశారు.

# సందేశ్‌ఖాలీ బాధిత మహిళలను చూసిన ఉద్వేగానికిలోనై ప్రధాని నరేంద్ర మోదీ

**పశ్చిమ బెంగాల్ మార్చి, 6 :** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ కేసుకు సంబంధించి తొలిసారిగా స్పందించారు ప్రధాని నరేంద్ర మోదీ. ఆరోజు జరిగిన ఘటనను తలుచుకుని భావోద్వేగానికి గురయ్యారు. సందేశ్‌ఖాలీలో ఘోర పాపం జరిగిందని, అది సహించరానిదన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. తృణమూల్ కాంగ్రెస్ హయాంలో బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా దారుణాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సందేశ్‌ఖాలీ బాధితులను కలిసిన ప్రధాని వారిని ఓదార్చారు. వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు ప్రధాని. తన పశ్చిమ బెంగాల్ పర్యటనలో సందేశ్‌ఖాలీ సమీపంలోని బరాసత్‌లో జరిగిన నారీ శక్తి వందన్ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సందేశ్‌ఖాలీలో ఘోరమైన పాపం జరిగింది. అక్కడ ఏమి జరిగినా ఎవరైనా సిగ్గుతో తల దించుకుంటారు. కానీ అక్కడ టిఎంసి ప్రభుత్వం మీ కష్టాలు పట్టింపు లేదు. బెంగాల్ మహిళల దోషిని రక్షించడానికి %ుీజ% ప్రభుత్వం తన శక్తినంతా ఉపయోగిస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి మొదట హైకోర్టు నుండి తరువాత సుప్రీం కోర్టు నుండి ఎదురుదెబ్బ తగిలింది. త్వరలోనే వారికి శిక్ష పడేలా చూస్తాం' అని అన్నారు ప్రధాని మోదీ. టిఎంసి ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు ప్రధాని మోదీ. బెంగాల్ మహిళలకు టీఎంసీ ప్రభుత్వంలో రక్షణ కరువైందన్నారు. బెంగాల్ మహిళలు, దేశ మహిళలు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళల కేవలం సందేశ్‌ఖాలీకే పరిమితం కావడం లేదు. టిఎంసీ మాఫియా పాలనను



అంతం చేయడానికి బెంగాల్ మహిళా శక్తి ముందుకు వచ్చిందని, భారతీయ జనతా పార్టీ మాత్రమే బెంగాల్ మహిళలకు రక్షణ నిలుస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. బుజ్జగింపులు, ప్రభావశీలుల ఒత్తిడిలో పనిచేస్తున్న టిఎంసి ప్రభుత్వం, సోదరీమణులు, కుమార్తెలకు భద్రత కల్పించదన్నారు మోదీ. మరోవైపు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేసింది. అత్యాచారం కేసులో మరణశిక్ష తప్పదని ప్రధాని మోదీ హెచ్చరించారు.

## ఒవైసీపై మాధవి లత నుంచి...

# గట్టి పోటీ

**హైదరాబాద్ మార్చి, 6 :** ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ బీజేపీ గతంలో కంటే ఎక్కువ 8 సీట్లు గెలిచి ఫుల్ జోష్ లోఉంది. ఇదే ఊపుతో పార్లమెంట్ స్థానాలను సగానికిపైగా గెలుచుకోవా లని ఫిక్స్ అయ్యింది. ఇప్పటికే బీజేపీ నాయకత్వం కీలక అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపో తోంది. అయితే ఈసారి బీజేపీ ఓవైసీ కంచుకోటపై గురిపెట్టింది. హైదరాబాద్ లోక్ సభ స్థానాన్ని 2004 నుంచి ఆ స్థానంలో ఉన్న మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ని ఓడించి ఆ స్థానం తమ ఖాతాలో వేసుకోవాలని ఫిక్స్ అయ్యింది భారతీయ జనతా పార్టీ. అసదుద్దీన్ ఒవైసీ కంటే ముందు ఆయన తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ మొదట ఇండిపెండెంట్ గా, ఆ తర్వాత ఎంఐఎం నుంచి పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ బీజేపీ అభ్యర్థి భగవంత్ రావు కంటే 3 లక్షల ఓట్లతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఈసారి ఎలాగైనా ఓవైసీని ఓడగట్టాలనే ప్రయత్నంలో ట్రిపుల్ తలాక్ కు వ్యతిరేకంగా, పార్టీ పోరాటాల్లో ప్రముఖంగా నిలిచిన ప్రొఫెషనల్ భరతనాట్య నృత్యకారిణి అయిన కొంపెల్ల మాధవీలతను బరిలో దింపింది. ఆమె భర్త విశ్వనాథ్ హైదరాబాద్ కు చెందిన విరించి ఆసుపత్రి వ్యవస్థాపకుడు, ఛైర్మన్. లోపముద్ర చారిటబుల్ ట్రస్ట్, లతామా ఫౌండేషన్ తోనూ ఆమెకు అనుబంధం ఉంది. 49 ఏళ్ల ఈ అభ్యర్థి హైదరాబాద్ లో బీజేపీ బరిలోకి దిగిన తొలి మహిళా



అభ్యర్థి. హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలని ఆమె డిమాండ్ చేశారు. గత ఏడాది కాలంగా పాతబస్తీ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదని ఎంఐఎంపై ఆమె విమర్శలు గుప్పించారు. గత ఏడాది కాలంగా ఓల్డ్ సిటీ ప్రాంతాలను సందర్శిస్తూ 11-12 గంటలు పనిచేశాను. పరిశుభ్రత లేదు, విద్య లేదు. మదర్సాల్లో పిల్లలకు తిండి దొరకడం లేదని, ముస్లిం పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'పాతబస్తీ దయనీయ స్థితిలో ఉంది. ఇది కొండల్లో కాదు, గిరిజన ప్రాంతం కూడా కాదు. హైదరాబాద్ నడిబొడ్డున పేదరికం రాజ్యమేలుతోంది. ప్రజాస్వా మ్యంలో 40 ఏళ్లుగా ఒక నియోజకవర్గం ఉంటే అభివృద్ధి చెంది ఉండాల్సింది.

## బీఆర్ఎస్ అంటే...

# బిల్లా, రంగా సమితి

## : సీఎం రేవంత్

**మహబూబ్‌నగర్ మార్చి, 6 (సూర్యసేన ప్రతినిధి):** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికి వస్తే అంతుచూస్తామని హెచ్చరించారు మహబూబ్‌నగర్‌లో నేడు నిర్వహించిన పాలమూరు ప్రజాదీవెన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వంలో తెలంగాణను దోచుకున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. అప్పట్లో పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావును దివంగత ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రిని చేశారని గుర్తు చేశారు రేవంత్. తాను తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయట్లేదని కేటీఆర్‌కు చురకలంటించారు. మొదటిసారి జడ్పీటీసీగా తనను పాలమూరు ప్రజలు గెలిపించారన్నారు. తమ తాతలు, ముత్తాతలు సీఎంలు కాదు, తనకు కోట్ల రూపాయలు ఇవ్వలేదని తెలిపారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని రేవంత్ చెప్పుకొచ్చారు. తన పూర్వీకులురాజకీయ నాయకులు, సీఎంలు కాదన్నారు. 'మీరే నన్ను 2007లో ఎమ్మెల్యే చేశారు. 2014లో నన్ను మళ్లీ గెలిపించారు. మల్కాజ్‌గిరి గెలుపుతోనే సోనియాగాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడిగా చేసింది. రాష్ట్ర అభివృద్ధిపై సభా ముఖంగా పీఎంను నిలదీశాను. ప్రధానికి ఎందుకు వినతిపత్రాలు ఇచ్చారని కొందరు మాట్లాడుతున్నారు. నేను గదిలో వినతిపత్రం ఇవ్వలేదు, నిండు సభలో అడిగాను. అతిథి మన రాష్ట్రానికి వస్తే గౌరవించడం మన ఆచారం. విజ్ఞతతో కూడని వినతిపత్రాలు దేశ ప్రధానికి ఇచ్చా' అని బీఆర్ఎస్ నేతల విమర్శలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. ప్రధానికి మోడీకి గౌరవిస్తామని.. కానీ, తెలంగాణ అభివృద్ధికి సహకరించకుంటే.. కేంద్రంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ అంటే బిల్లా, రంగా సమితి అని రేవంత్



ఎద్దేవా చేశారు. హరీశ్ రావు, కేటీఆర్‌ను చూస్తే బీఆర్ఎస్ బిల్లా, రంగా సమితి అనిపిస్తోందని రేవంత్ విమర్శించారు. అధికారం పోగానే బీఆర్ఎస్ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. దేశంలోని మోడీతోనైనా, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతానని వ్యాఖ్యానించారు. పాలమూరును అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తనదని అని సీఎం రేవంత్ అన్నారు.

# 'తమిళనాడు పెళ్లికూతురు'

## పేరుతో స్టాలిన్ బ్యానర్




చెన్నై: 'తమిళనాడు పెళ్లికూతురు' పేరుతో సీఎం స్టాలిన్ బ్యానర్ ఏర్పాటు చేశారు. 'ప్రైడ్ ఆఫ్ తమిళనాడు'కు బదులుగా 'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు' అని తప్పుగా ఆ బ్యానర్‌లో పేర్కొన్నారు. ఈ బ్యానర్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో మరోసారి విమర్శలు వెల్లువెత్తాయి. ప్రభుత్వ ప్రకటనలు, బ్యానర్లలో తప్పుల వల్ల తమిళనాడు ప్రభుత్వం వరుసగా నిందలపాలవుతున్నది. ఆ రాష్ట్రంలో ఇస్రో చేపడుతున్న రెండో రాకెట్ లాంచింగ్ కేంద్రం నిర్మాణానికి సంబంధించి, వార్తా పత్రికల్లో ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనలో భారత్ రాకెట్‌కు చైనా జెండా ఉండటం వివాదానికి దారి తీసింది. కాగా, ఇది మరిచిపోకముందే మరో పొరపాటు జరిగింది. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను 'తమిళనాడు పెళ్లికూతురు'గా అభివర్ణించింది. 'ప్రైడ్ ఆఫ్ తమిళనాడు' అనే పదాలతో ఉండాల్సిన బ్యానర్‌ను 'బ్రైడ్ ఆఫ్ తమిళనాడు' అని తప్పుగా ముద్రించారు. అయినప్పటికీ ఈ బ్యానర్‌ను బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ బ్యానర్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు. తమిళనాడు ఇంగ్లీష్ బాగా ఉందని ఒకరు, 'తమిళనాడు వధువు' స్టాలిన్ అయితే 'వరుడు ఎవరు?' అని మరొకరు వ్యాఖ్యానించారు.




**హైదరాబాద్ మార్చి, 6 :** పాలమూరు వేదికగా పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్‌అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. '2009లో మనం కేసీఆర్‌ను గెలిపించి లోక్‌సభకు పంపాం. %దీ=ా% పాలనలో పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? పాలమూరును దేశంలో ఆదర్శ జిల్లాగా ఆభివృద్ధి చేస్తా. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండి. పాలమూరు పిల్లగాడు సీఎం అయ్యాడని కేసీఆర్‌లో అక్కసు ఉంది. ఇంట్లో పడితే కేసీఆర్ రెస్ట్ తీసుకోకుండా.. కాంగ్రెస్ పార్టీని తిడుతున్నాడు. కేసీఆర్ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని పడగొడతానంటావా? పాలమూరు బిడ్డలు చదువుకోలేదా? పాలమూరు బిడ్డలు అగ్గి కణికలై పోరాడుతారు' అంటూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## సంపాదకీయం

# మనుగడ పోరాటంలో లద్దాక్

ఆర్టికల్ 370 అనగానే అందరికీ సాధారణంగా గుర్తొచ్చేది కాశ్మీర్. కాశ్మీర్ చరిత్ర తెలిసి, ప్రజల హక్కులు, జాతుల స్వయం నిర్ణయాధికారం వంటి వాటిని ఎత్తిపట్టేవాళ్లు తప్ప కాశ్మీరేతర భారతీయులలో ఎక్కువ మంది కాశ్మీర్‌కు మాత్రమే ప్రత్యేక ప్రతిపత్తి రాజ్యాంగంలో ఉందనీ, కాబట్టి దానిని రద్దు చేయడం సరియైనదే అనే అభిప్రాయంతోనే ఉన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్ల కింద ఆదివాసీ ప్రాంతాలకు, వివిధ అధికరణాల కింద (ఆర్టికల్ 371A నుండి 371H వరకు) ఈశాన్య భారత రాష్ట్రాలకు ప్రత్యేక ప్రతిపత్తి, అధికారాలు ఉన్నాయని చాలా మందికి తెలియదు. 370 అధికరణాన్ని రద్దు చేయడంతో ఈశాన్య రాష్ట్రాలలో కూడా తమ ప్రత్యేక హక్కుల గురించి ఒక అభద్రతాభావం నెలకొన్నది. కాశ్మీర్ ముస్లిం మెజారిటీ ఉన్న రాష్ట్రం కాబట్టి ఆర్టికల్ 370ని రద్దు చేయడం తమ లక్ష్యాల్లో ఒకటని ప్రకటించిన భాజపా 2019 ఆగస్ట్ 5న ఆ అధికరణాన్ని రద్దు చేయడంతో పాటు, దేశంలో మునుపెన్నడూ లేని విధంగా ఒక రాష్ట్రాన్ని దాని హెూదా నుండి తగ్గించి రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. జమ్ము%--%కాశ్మీర్ ఒక కేంద్రపాలిత ప్రాంతం కాగా, కాశ్మీర్ ప్రాంతంలోని కార్గిల్ తదితర ప్రాంతాలను లద్దాక్‌తో కలిపి దీనిని మరో కేంద్రపాలిత ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం విభజించింది. అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వ పాలననే అక్కడ కొనసాగుతున్నది. లద్దాక్ ప్రాంతం ప్రధానంగా (97 శాతం) బౌద్ధ మతాన్ని ఆచరించే బాల్టి, బేడ, బోట్ లేదా బోటో, బ్రోక్పా, డ్రోక్పా లేదా దర్ద్ లేదా షిన్, గార్రా, మోన్, పూరిగ్పా ఆదివాసీ తెగలు ఉన్న ప్రాంతం. ఇక్కడ లేహ్ ప్రాంతంలో తెగల జనాభా 66.8 శాతం కాగా, జంస్కర్ ప్రాంతంలో 99 శాతం దాకా వివిధ తెగలు నివసిస్తాయి. తెగల జీవనం ప్రధానంగా ఉన్న ఇటువంటి ప్రాంతంలో ఆర్టికల్ 370 రద్దుతో వాళ్ళకు సంప్రదాయకంగా భూమిపై వస్తూ ఉన్న హక్కులకు హామీ లేకుండా పోయింది. డెబ్భై ఏళ్లుగా వాళ్ళకు లేని అభద్రత పెరగసాగింది. 2019 సెప్టెంబర్‌లో ఢిల్లీలో షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ 119వ సమావేశం జరిగింది. అది లద్దాక్ కేంద్రపాలిత ప్రాంతాన్ని భారత రాజ్యాంగంలోని 5వ లేదా 6వ షెడ్యూల్‌లో చేర్చడాన్ని చర్చించింది. దీనితో అక్కడి ప్రజల ఆశలు చిగురించాయి. లద్దాక్ ప్రధానంగా తెగలతో కూడుకొని ఉన్న ప్రాంతమనీ, కేంద్రపాలిత ప్రదేశం కాక ముందు అక్కడి తెగల సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి వారికి కొన్ని వ్యవసాయక హక్కులు, భూ యాజమాన్య హక్కులు ఉన్నాయని గుర్తించింది. అందువల్ల అధికార వికేంద్రీకరణకు, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, భూ సంబంధిత హక్కులను పరిరక్షించడానికి, ప్రాంతీయ అభివృద్ధిని వేగిరపరచడానికి లద్దాక్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలనే సిఫారసును కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు, కేంద్ర షెడ్యూల్డ్ తెగల వ్యవహారాల శాఖకు పంపించింది. కానీ ఆ తరువాత ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయత్నం జరగలేదు. తమ హక్కుల పరిరక్షణ కోసం మాజీ పార్లమెంట్ సభ్యుడైన థుప్ స్టాన్ చేవాంగ్ నాయకత్వంలో 2020లో లేహ్ శిఖరాగ్ర సంస్థ (లేహ్ అపెక్స్ బాడీ–లాబ్) ఏర్పడింది. అప్పటి నుండి ఈ సంస్థ లద్దాక్‌ను 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేస్తూనే ఉంది. కార్గిల్ ప్రాంతంలో వివిధ రాజకీయ పార్టీలు కలిసి 2020లో కార్గిల్ అభివృద్ధి సంస్థ (కేడిఏ)ను ఏర్పాటు చేసుకున్నాయి. ఈ సంస్థ ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ వ్యతిరేక చర్య అనీ, కార్గిల్‌ను జమ్ము-కాశ్మీర్‌తో తిరిగి కలపాలనీ డిమాండ్ చేస్తున్నది. గత రెండు సంవత్సరాలలో కేడిఏ, లాబ్ కలిసి ఉమ్మడిగా ప్రధానంగా నాలుగు డిమాండ్లను చేస్తున్నాయి. లద్దాక్ ప్రాంతానికి రాష్ట్ర హెూదా కల్పించడం, దానిని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చడం, స్థానికులకే ఉద్యోగాలను రిజర్వ్ చేస్తూ ఒక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పరచడం, కార్గిల్, లేహ్ ప్రాంతాలకు ఒక్కో పార్లమెంట్ సీటును కేటాయించడం ఆ డిమాండ్లు. ఈ లోగా కేంద్రప్రభుత్వం హిందీని, సంస్కృతాన్ని, ఏకరూప సంస్కృతిని బలవంతంగా దేశమంతా రుద్దే తన విధానానికి అనుగుణంగా చేపట్టిన కొన్ని చర్యలతో తమ అస్తిత్వం ప్రమాదంలో పడుతున్నదని భావించిన లద్దాక్ ప్రజలు లాబ్, కేడిఏల సంయుక్త నాయకత్వంలో ఫిబ్రవరి 3న లేహ్‌లోని పోలో మైదానంలో 30 వేల మందితో పెద్ద నిరసన సభ జరిపారు. దీనికి నాయకత్వం వహిస్తున్న వాళ్ళలో 2018లో రామన్ మెగసెసే అవార్డు గ్రహీత ఐన సోనమ్ వాంగ్ ఛుక్ (ఈయన జీవితం మీద ఆధారపడినదే త్రీ ఇడియట్స్ సినిమా) కూడా ఉన్నాడు. ఆయన రెండు మూడుసార్లు ఈ డిమాండ్ల కోసం నిరాహార దీక్ష కూడా చేశాడు. మైనస్ 20 డిగ్రీల ఉష్ణోగ్రతతో గడ్డ కట్టించే చలి ఉన్నా లద్దాక్, కార్గిల్ ప్రాంతాలలోని మారుమూల పల్లెల నుండి కూడా ఈ నిరసన సభకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. లద్దాక్ చరిత్రలోనే ఇది అతి పెద్ద సభ. అదే సమయంలో కార్గిల్ జిల్లాలో కూడా వేలాది మందితో సభలు జరిగాయి.

## మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో...

# సమానంగా రాణిస్తున్నారు

- మహిళలను గౌరవిస్తున్న దేశాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి - రాష్ట్ర గవర్నర్ తమిళి సాయి
- ప్రపంచంలో ఎవరికైనా తల్లి మొదటి గురువు
- మహిళా పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా వారి విధులను నిర్వర్తించడం స్వాగతించ తగ్గ విషయం
- రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్







**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త):** మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించేందుకు పోటీ పడుతున్నారని తెలంగాణ గవర్నర్ తమిళ సాయి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉమ్మడి శామీర్పేట్ మండల పరిధిలోనున్న బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధికారులు, పోలీసు శాఖకు చెందిన వివిధ విభాగాల అధికారులతో పాటుగా ఇతర సిబ్బంది సదస్సుకు హాజరై, కుటుంబం, సమాజంలో మహిళల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ మాట్లాడుతూ... భారతదేశం శతాబ్దాల తరబడి అనుసరించిన మాతృస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ, దానిని కొనియాడారు. ఒక మహిళగా జన్మించడం చాలా అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఒక పురుషుని జీవితంలో తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలుగా స్త్రీలు బహుళ పాత్రలు పోషిస్తారు కాబట్టి పురుషులు వారి జీవితంలో మహిళలు లేకుండా మనుగడ సాగించలేరని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉ ందని, ఏదైనా సాధించగలరని అన్నారు. తన విద్య మరియు వృత్తిపరమైన ఎదుగుదలలో, ప్రజా సేవా రంగంలో ప్రవేశించి గవర్నర్ పదవి వరకూ చేరుకోవడంలో పడిన కృషిని పేర్కొన్నారు. తన కుటుంబం నుండి తనకు లభించిన సహకారాన్ని ఆమె వివరించారు. వారి జీవితంలో ఎదుర్కొన్న రంగు, ఎత్తు వంటి రకరకాల వివక్షలను, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమించిన తీరును వివరించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలు డాక్టరు, న్యాయవాదులుగా, ఉపాధ్యాయులుగా మాత్రమే కాక పోలీసు అధికారులుగా కూడా సమర్థవంతంగా పని చేయగలరని, గృహ హింస, వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు మహిళా పోలీసు అధికారులు అనేక రకాల విధులను నిర్వహించగలరని గవర్నర్ కితాబిచ్చారు. మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని ఆకాంక్షించారు. మహిళలు తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడెమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపిఎస్, మాట్లాడుతూ... మహిళలు గతంలో అనేక సందర్భాల్లో ఇంటిలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నారో వివరించారు. గతంలో మహిళలు ఆరుబయట పని చేసేవారు కాదని, పరిస్థితులు మారాయని, ఇప్పుడు అన్ని విధాలుగా తమ సత్తా చాటేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని అన్నారు. మహిళలు తమ జీవితం అంటే చదువు, వృత్తి, అభిరుచులు, వివాహం, స్వతంత్రంగా ఉండటం తదితర విషయాలపై నిర్ణయాలు వారే తీసుకోవాలన్నారు. మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ మాట్లాడుతూ... మహిళా దినోత్సవం సందర్భంగా తమ గళాన్ని వినిపించిన వక్తలందరినీ అభినందించారు. మహిళా అధికారులు సిబ్బంది పురుషుల కంటే తక్కువ కాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలు, గురువు అని, తల్లి ద్వారానే ప్రతీ ఒక్కరూ ప్రపంచానికి పరిచయం అవుతారు అని, సమాజాన్ని అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ కాబట్టి ఏదైనా సాధించగలరని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో వేల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహిళా అధికారులందరూ తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీస్ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, బాలీవుడ్ నటి తనాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ శిల్ప రెడ్డి, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటేష్ సంగం, జనరల్ సెక్రెటరీ సతీష్ వడ్లమాని, కోశాధికారి గగన్ కోహ్లీ, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి లతో పాటు పలువురు విద్యార్థులు, మహిళా పోలీసులు, రాచకొండ కమిషనరేట్‌లోని పలువురు మినిస్టీరియల్ సిబ్బంది , ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి అడుగున...

# తొలి మెట్రో రైలు

## ప్రారంభించిన మోదీ

కోల్‌కతా: ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం దేశ వ్యాప్తంగా పలు మెట్రో ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. దీనిలో భాగంగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి అండర్ వాటర్ మెట్రో మార్గాన్ని బుధవారం ప్రధాన మోదీ ప్రారంభించారు. హౌరా మైదాన్ - ఎస్ప్లనేడ్ మెట్రో సెక్షన్ వెళ్లే మార్గంలో ఉన్న హుగ్లీ నది కింద ఈ టన్నెల్‌ను నిర్మించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్‌గా రికార్డు సొంతం చేసుకుంది. ఈ కొత్త మెట్రో రూట్‌తో కోల్‌కతాలో రవాణా వ్యవస్థ మరింత సులభతరం కానుంది. కోల్‌కతాలో జరిగిన అండర్ వాటర్ మెట్రో టన్నెల్ ప్రారంభ వేడుక అనంతరం మోదీ విద్యార్థులతో కలిసి తొలిసారి ఈ మెట్రోలో ప్రయాణిం చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఎస్ప్లనేడ్ నుంచి హౌవ్డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని ప్రయాణించారు. సుమారు రూ.120 కోట్ల వ్యయంతో 16.6 కిలోమీటర్ల మేర ఈ మార్గాన్ని నిర్మించారు. హుగ్లీ నది కింద నిర్మించిన ఈ అండర్ వాటర్ మెట్రో రైలు మార్గం కోల్‌కతాలోని రెండు జంట నగరాలైన హౌరా - సాల్ట్ లేక్‌లను కలుపుతుంది. అండర్‌వాటర్ మెట్రో రైలులో మోదీతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి ప్రయాణించారు. అనంతరం మెట్రో సిబ్బందితో ప్రధాని మాట్లాడారు.




విద్యార్థులతో కలిసి ట్రయల్ రన్ జర్నీ

వారు అండర్‌వాటర్ మెట్రో రైలు విశేషాలను మోదీకి వివరించారు. దీంతో పాటు కవి సుభాష్- హేమంత ముఖోపాధ్యాయ మెట్రో స్టేషన్, తరతాలా-మజేర్‌హట్ మెట్రో సెక్షన్‌లను కూడా ప్రధాని మోదీ ఈ రోజు ప్రారంభించారు.

# చంద్రబాబుతో పవన్ భేటీ...

## హస్తినకు వెళ్లాలని నిర్ణయం



టీడీపీ అధినేత చంద్రబాబుతో జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ బుధవారం భేటీ అయ్యారు. ఉ ండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్‌కు చంద్రబాబు సాదరపూర్వక స్వాగతం పలికారు.. అనంతరం వీరిద్దరు మలివిడత అభ్యర్థుల ఎంపిక సహా.. వివిధ అంశాలపై దాదాపు గంటన్నర పాటు చర్చించారు. భవిష్యత్‌లో ఉమ్మడిగా నిర్వహించబోయే సభలలో ప్రతిపాదనలు ఒకరికొకరు అందించుకున్నారు. ఇదిలా ఉంటే బీజేపీతో పొత్తు విషయంలో ఇక ఫైనల్ చేయాలని ఇద్దరు నేతలు నిర్ణయించుకున్నారు. దీంతో రానున్న రెండు, మూడు రోజుల్లో చంద్రబాబు, పవన్ కలిసి ఢిల్లీ వెళ్లే అవకాశముంది. ఈ నేపథ్యంలో అక్కడి పరిణామాలపై నేతలిద్దరూ చర్చించినట్టు తెలుస్తోంది. కాగా, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆకస్మికంగా గత రాత్రి ఢిల్లీ వెళ్లారు. బుధవారం నంద్యాలలో ఆమె పర్యటన ఉ ండగా పార్టీ అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో ఆ టూర్‌ను క్యాన్సి ల్ చేసుకుని ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. పొత్తులపై బీజేపీ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇటీవల పొత్తులపై పార్టీలోని నేతల నుంచి పురందేశ్వరీ అభిప్రాయాలను సేకరించారు. ఆ నివేదికతో హస్తినకు వెళ్లినట్లు సమాచారం. నేడు బీజేపీ అధిష్టానంతో జరిపే చర్చలలో పొత్తుపై క్లారిటీ రావచ్చని ఢిల్లీ వర్గాల నుంచి టాక్ వినిపిస్తోంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయనున్న డ్వాక్రా మహిళలతో ముఖాముఖి కార్యక్రమ స్థలాన్ని పరిశీలించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం




**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** ఈనెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కండ్లకోయలో ఐటీ టవర్ కు కేటాయించిన స్థలంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్వాక్రా మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేయనున్న నేపథ్యంలో స్థల పరిశీలన నిమిత్తం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

## నాణ్యత తయారుచేసి రుచికరమైన టిఫిన్లు అందించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**శామీర్ పేట (గరుడ వార్త):** నాణ్యతతో తయారు చేసిన రుచికరమైన టిఫిన్లు వినియోగదారులకు అందించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన తాజా హెూటల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం పై ఆధారపడకుండా, స్వయంకృషితో ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధిని అందిస్తూ లాభదాయకరంగా ముందుకు సాగడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్, తుంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నగేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు కిష్టయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, బండి జగన్నాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హెూటల్ యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర : చైర్మన్, ఎండి బలరామ్




**సింగరేణి భవన్:** సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో బుధవారం ఉదయం తనతో సమావేశమైన సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు,

ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషంగా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారథ్యం లో 12ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి వారి కష్టసుఖాలు ఎదిగిన వ్యక్తిగా ఉన్న ఎన్.బలరామ్ ను సంస్థ చైర్మన్ మరియు ఎండిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు కూడా తగిన ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఉచిత లాప్టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫ్లీజ్ రియంబర్స్మెంట్ చేయాలని విజ్ఞప్తి చేయగా చైర్మన్ ఈ అంశాలపై పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# జిడిపి 8 శాతానికి చేరొచ్చు




న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (20223-24) భారతదేశం జిడిపి (స్థూల దేశీయోత్పత్తి) 8 శాతాన్ని తాకవచ్చని ఆర్బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. ప్రభుత్వం రెండో ముందస్తు అంచనా వేసిన 7.6 శాతం కంటే వేగంగా వృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి వృద్ధి రేటు 7.6 శాతం కంటే 8 శాతానికి చేరుకోవచ్చని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ 7 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని ఆర్బిఐ గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 జనవరిలో ద్రవ్యోల్బణం రేటు 5.1 శాతానికి తగ్గినప్పటికీ ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయని ఆర్బిఐ గవర్నర్ చెప్పారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్నాయని, సరఫరా గొలుసు కూడా సవాలుగా ఉందని, ఆహార పదార్థాల ధరలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం రేటు 5.1 శాతానికి తగ్గిందని, అయితే ఇది ఆర్బిఐ లక్ష్యం 4 శాతానికి ఇంకా 110 బేసిస్ పాయింట్ల దూరంలో ఉందన్నారు. ద్రవ్యోల్బణం రేటును 4 శాతానికి తీసుకురావడమే ఆర్బిఐ లక్ష్యమని తెలిపారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్పై తీసుకున్న చర్యపై వచ్చిన విమర్శలపై ఆర్బిఐ గవర్నర్ స్పందించారు. ఆర్బిఐ చర్య నియంత్రిత సంస్థకు వ్యతిరేకంగా ఉందని, ఏ ఫిన్టెక్ కంపెనీకి వ్యతిరేకంగా కాదని అన్నారు.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. గ్రూప్ 1, 2, 3 పరీక్షల తేదీలు వచ్చేశాయ్

నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్పిఎస్సి). బుధవారం గ్రూప్ 1,2,3 పరీక్షల తేదీలను ఖరారు చేసింది.టిఎస్పిఎస్సి తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనుంది. అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఇక, ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు.. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించనుంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టిఎస్పిఎస్సిని ప్రక్షాళన చేసిన సంగతి తెలిసిందే. కొత్త చైర్మన్ తోపాటు సభ్యులను సర్కార్ నియమించింది. దీంతో టిఎస్పిఎస్సి ఉద్యోగ నోటిఫికేషన్ పై దృష్టి పెట్టింది.

# ఖర్చుదారీ సేద్యం కష్టాలు తీరేదెన్నడు...?




'పొలంలో హలంతో రైతు /నిలుస్తా డివాళా రేపు' ఇది, అన్నదాత మనుగడపై ఒక మహాకవి వ్యక్తం చేసిన నిండు విశ్వాసం. అయితే రైతులు ఇప్పుడు ఎల్లెడలా పొలంలో హలంతో నిలబడలేకపోతున్నారు. అలా నిలబడేందుకే వారు పొలాలు, పల్లెలు వదిలి తమ 'భాగ్య విధాతలు' ఉండే నెలవులకు మూకుమ్మడిగా కదులుతున్నారు. జరుగుతున్న అన్యాయాలపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే, సముద్రాల ఆవల ఐరోపాలోను, మన దేశంలోను ఇప్పుడు చోటు చేసుకొంటున్నది. దేశ రాజధాని న్యూఢిల్లీ బాట పట్టిన అన్నదాతలు తమ ట్రాక్టర్లతో హైవేలను దిగ్బంధం చేస్తున్నారు. వ్యవసాయ వ్యయాలు విపరీతంగా పెరిగిపోయాయి.. వాటికి తోడు వాతావరణ వైపరీత్యాలు అను నిత్యం కల్లోల పరుస్తున్నాయి. పంటపండించిన రైతుకే తిండిలేకుండా పోతున్న దుస్థితి దాపురించింది. కనుక సాగు వ్యయాలు తిరిగి దక్కేలా తమ ఫలసాయానికి చట్టబద్ధమైన కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నదాతలు ఆక్రోశిస్తున్నారు. వాతావరణ మార్పు వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలలో ప్రవేశపెట్టిన కొత్త చట్టాలు అక్కడ రైతులను ఆందోళనకు పురిగొల్పాయి. ఆ కొత్త చట్టాల ప్రకారం క్రిమిసంహారక మందుల వాడకాన్ని సగానికి, ఎరువుల వినియోగాన్ని 20 శాతం మేరకు తగ్గించాలి. సేంద్రియ సాగు ఉత్పత్తులను రెట్టింపు చేయాలి. వ్యవసాయేతర ఉపయోగాలకు, ముఖ్యంగా జీవ వైవిధ్య పరిరక్షణకు మరింత భూమిని వదిలివేయాలి. ఇందుకు అదనంగా నత్రజని కారక కాలుష్యాన్ని నివారించేందుకు పశుగణాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని నెదర్లాండ్స్ సంకల్పించుకోగా శిలాజ ఇంధనమైన డీజిల్పై ఇస్తున్న సబ్సిడీని తగ్గించుకోవాలని జర్మనీ నిర్ణయించింది.

వాతావరణ మార్పుతో మనుగడ ముప్పు నెదుర్కొంటున్న ప్రపంచం ప్రస్తావిత చర్యలను తీసుకోవడం అనివార్యమయింది. యూరోపియన్ దేశాలలో వ్యవసాయ రంగం, ప్రపంచ వ్యాప్తంగా ఇతర ఖండాలలో వలే, హరిత గృహ వాయువుల ఉద్గారాలకు పెద్ద ఎత్తున కారణమవుతోంది. ఐరోపాలో వార్షిక ఉద్గారాలలో పదో వంతు వ్యవసాయ రంగానివే కావడం గమనార్హం. ఈ ఉద్గారాలను తగ్గించేందుకు అయ్యే వ్యయాలు యూరోపియన్ సంపన్న రైతులకు భరించరానివే అయినప్పుడు కేవలం జీవనాధార వ్యవసాయం చేస్తున్న ఆసియా, ఆఫ్రికా దేశాల రైతులు ఆ వ్యయాలను ఎలా భరించగలుగుతారు? అధునాతన సేద్య తీరుతెన్నులన్నీ యూరోపియన్ వ్యవసాయ రంగంలో మనకు కన్పిస్తాయి. భారీ సబ్సిడీల ఆలంబనగా ఆ వ్యవసాయం వర్థిల్లుతోంది. 1962 నుంచి యూరోపియన్ యూనియన్ ఉమ్మడి వ్యవసాయ విధానం రైతులకు విశేషంగా ఆర్థిక తోడ్పాటును సమకూరుస్తోంది. అయితే దీనిపై పలు విమర్శలు రావడంతో ఆ ఆర్థిక మద్దతును గణనీయంగా తగ్గించడం అనివార్యమయింది. నేడు యూరోపియన్ యూనియన్ దేశాలు వ్యవసాయ రంగానికి సమకూరుస్తున్న ఆర్థిక మద్దతు ఈయూ బడ్జెట్లో 40 శాతం మేరకు ఉంటోంది. ఈ సహాయాన్ని రైతులకు నేరుగా చెల్లిస్తున్నారు. యూరోపియన్ కమిషన్ సమాచారం ప్రకారం ప్రతి రైతూ 2021లో 6700 యూరోలు (ఇంచుమించు రూ.50 వేలు) నేరుగా అందుకున్నాడు. ఈ సహాయంతో పాటు వ్యవసాయరంగ అభివృద్ధికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం కూడ జరుగుతోంది.. అనేక సంవత్సరాలుగా వ్యవసాయ 'స్వరూప స్వభావాలు' మారుతూ వస్తున్నాయి. వ్యవసాయ కమతాలు విస్తీర్ణంలో పెరుగుతున్నాయి. మరింతగా సమీకృతమవుతున్నాయి. ఉత్పాదకాల ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో చిన్న రైతుల మనుగడ కష్ట సాధ్యమవుతోంది.సాగు వ్యయాలు పెరిగిపోవడంతో పెద్ద రైతుల సైతం రుణగ్రస్తులు అవుతున్నారు. పైరు సగటు దిగుబడి పెరుగుదల లక్ష్యంగా సేద్యం జరుగుతోంది. ఇందుకు రసాయన ఎరువులను మరింతగా వినియోగించడం అనివార్యమవుతోంది. దీనికి తోడు వాతావరణ అవ్యవస్థతో పంటల సాగు ఖర్చులు తడిపిమోపెడవుతున్నాయి. పెరిగిన సాగు వ్యయాలలతో పాటు మరో రెండు వాస్తవాలను తప్పక ప్రస్తావించి తీరాలి. అవి : ఒకటి ఆహార వినియోగ ధరలను అదుపులో పెట్టవలసిన ఆవశ్యకతబీ రెండు వాతావరణ వైపరీత్యాలతో పంట నష్టాలు పెరిగిపోవడం. అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలో సైతం ఆహార ధరలు అందరికీ అందుబాటులో ఉండడం లేదన్నది ఒక కఠోర వాస్తవం. అంతకంటే ముఖ్యమైన వాస్తవం ఆ దేశాలలో పర్యావరణ సమతౌల్యత తీవ్రంగా దెబ్బ తింటోంది. దేశ రాజధాని ఢిల్లీ ముంగిట నిరసనలు తెలుపుతున్న రైతులు తమ పంట దిగుబడులకు అధిక కనీస మద్దత ధర (ఎమ్ఎస్పి)ను డిమాండ్ చేస్తున్నారు. సంపన్న యూరోప్లో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లనే వీరూ ఎదుర్కొంటున్నారు. అయితే ఆహార ధాన్యాల సాగు విషయంలో యూరోపియన్ రైతులకు లభిస్తున్నట్టుగా భారతీయ రైతులకు ప్రభుత్వాల నుంచి ఎటువంటి ఆర్థిక మద్దతు లభించడం లేదు. దేశ ప్రజానీకానికి ఆహారాన్ని సమకూర్చేందుకై రైతుల నుంచి ఆహారధాన్యాలను ప్రభుత్వం సేకరించివలసివున్నది.

ధరలను నియంత్రించేందుకు ఇది తప్పనిసరి బీ ఆహార ధరల పెరుగుదలను ఎవరు కోరుకుంటారు? వినియోగదారులు ఎవరూ కోరుకోరు కదా. ఖర్చులు భరించేందుకు రైతులు ఒక పక్క ఇబ్బంది పడుతుండగా మరో పక్క వాతావరణ వైపరీత్యాలు, చీడ, తెగుళ్ల మూలంగా ఆర్థిక నష్టాలు, ఇతర చిక్కులకు లోనవుతున్నారు. ఆహార ధరల పెరుగుదలను అరికట్టేందుకు చౌక దిగుమతులపై ఆధారపడాలి. వీటి వల్ల ధరలు తగ్గుతాయి. నిజమే. అయితే తమ ఉత్పత్తులకు సరైన ధర లభించక పోతే రైతులు నష్ట పోతారు. ఈ పరిస్థితుల్లో భూసార పెంపుదల, నీటి సదుపాయాల మెరుగుదల, జీవ వైవిధ్య పరిరక్షణకు రైతులు ఏమీ ఖర్చు చేయలేరు ఈ సమస్యను అధిగమించడమెలా అంటే పర్యావరణ భద్రతలకు అయ్యే వ్యయాలను మినహాయించుకోవడమే..వ్యవసాయం లాభదాయకంగా ఉండాలంటే ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరమున్నదని రైతులకు చెబుతున్నారు.

# పాఠాలను కాటేస్తున్న పర్సనల్ కంటెంట్



చదువుల మీద కోవిడ్- 19 ప్రభావం నేటికీ బలంగా కొనసాగుతుండటం గమనార్హం. ఆన్లైన్ తరగతుల మూలంగా వర్చువల్ అభ్యాస నైపుణ్యాలతో పాటు పలు రకాల సామాజిక భావోద్వేగాలతో విద్యార్థులు పాఠశాలల్లోకి పునఃప్రవేశించారు.దీర్ఘకాలం సోషల్ డిస్టెన్స్ పాటించడం వల్ల పిల్లలకు ఒంటరితనం అలవాటైంది. దీంతో సహ విద్యార్థులతో కలిసిమెలిసి ఉండటం, ఉపాధ్యాయుల సూచనలను అనుసరించడం వంటి సాఫ్ట్ స్కిల్స్లో పిల్లలు దారుణంగా వెనుకబడిపోయారు.

ఇంకో మాటలో చెప్పాలంటే, చాలా మంది ఉపాధ్యాయులు తమ పాఠశాలలో తమకు పరిచయం ఉన్న తరగతిగదిలోనే పని చేయడానికి అనుభవం లేని కొత్త టీచర్ల వలే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మునపటిలా బోధించడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. రెండేండ్ల తరువాత తరగతి గదికి తిరిగి వచ్చిన విద్యార్థులను అభ్యాసాలకు సిద్ధం చేయడానికి చేస్తున్న ప్రతి ప్రయత్నంలోనూ పిల్లల నుంచి చేదు అనుభవాలను ఎదుర్కొంటున్నారు. ఇక పిల్లల విషయానికొస్తే వయో వర్గాలవారీగా వైయక్తిక భావోద్వేగాలను ప్రదర్శిస్తున్నారు. పాఠాల కంటే తమ భావోద్వేగాలకు మద్దతు పలకడాన్నే ఉపాధ్యాయుల నుండి కోరుకుంటున్నారు. కోవిడ్ అనంతరం విద్యార్థుల అవసరాలు పాఠ్యేతరమైపోయినాయనడం ఎంత మాత్రం అతిశయోక్తికాదు. కోవిడ్ కాలపు అలవాట్లను మాన్పించడం, పరిష్కరించడం కరికులంలో భాగమైపోయింది. ఇందుకు తగ్గట్టుగా చాలా పాఠశాలల్లో సిబ్బంది లేరు.

ఉన్నచోట ఆ టీచర్లకు కోవిడ్ అనంతర బోధనా సమస్యలపై అవగాహన బోధనాపటిమ లేశమనే చెప్పాలి. భావోద్వేగాల శిక్షణలో పెరిగిన డిమాండుకు అనుగుణంగా పాఠశాల్లో టీచర్ల నిష్పత్తి లేదు. పైపెచ్చు పిల్లల అసాధారణ మనస్తత్వం వాళ్ల స్వీయ శ్రేయస్సుపై తీవ్ర ప్రభావాన్ని చూపడంతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల పని తీరు, సర్వీసు కొనసాగింపు మీద ప్రతికూలతను కనబరుస్తున్నది. వాస్తవం చెప్పాలంటే టీచింగ్ ఎప్పుడూ అంత సులభమైన వృత్తి కాదు. అవకాశం కొద్దీ టీచర్లైన వాళ్లు ప్రతి ఐదేండ్లకు 44% మంది ఉపాధ్యాయులు బోధనా వృత్తి నుండి విరమించుకుంటున్నట్టు సర్వేలు చెబుతున్నాయి.

ఐచ్ఛికంగా బోధనా వృత్తిని ఎంచుకున్న ఆశయబద్ధులైన అధ్యాపకులే కరోనా వైరస్ సృష్టించిన అభ్యాస అంతరాలను పరిష్కరించడానికి తలమునకలైనారు.పిల్లల్లోని లెర్నింగ్ గ్యాప్ వల్ల ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెరిగింది. ఉపాధ్యాయ వృత్తిని మానేసినవాళ్లు మానేయగా అంకితభావం కలిగి పిల్లల కోసం పని చేయదలచుకున్న దృఢచిత్తులు మాత్రమే వృత్తిలో కొనసాగుతుంటారు. ఇప్పుడూ అంతే. విద్యార్థులు ఏ విషయంలోనూ నష్టపోకుండా అభ్యసనంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విజయాలను అందించడంలో ఏ సహాయానికైనా సిద్ధంగా ఉన్నారు. పాఠ్యప్రణాళికలను మెరుగుపరచడం, వారాంతాల్లో తల్లిదండ్రులను నేరుగా కలవడం, లేదంటే ఫోన్ సంభాషణ ద్వారానో, ఇ మెయిల్స్ ద్వారానో పిల్లల శ్రద్ధాసక్తుల గురించి చర్చించడం వంటి కార్యక్రమాలతో విద్యార్థుల అభ్యసనానికి సంపూర్ణ మద్దతునిస్తున్నారు.

పండుగ సెలవుల్లో, వేసవి సెలవుల్లో సైతం కార్యశాలలకు, వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఉత్తేజకరమైన బోధన కోసం, ఆహ్లాదపరిచే అందమైన తరగతి గదిని రూపొందించేందుకు తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అయితే, నిబద్ధత గల ఉపాధ్యాయులపై అంతులేని డిమాండ్లు పెరుగుతున్న దరిమిలా వీళ్లు ఒత్తిడిలో అలసిపోతున్న పరిస్థితి. ఈ అలసటే ఉపాధ్యాయుల సానుకూల మానసిక స్థితిని దెబ్బ తీస్తుంది. ఒత్తిడికి లోనైన ఉపాధ్యాయుల దాపున పిల్లల అభ్యాసకృత్యాల్లో చురకుదనం తగ్గిపోతుందని పరిశోధనలు తెలుపుతున్నాయి. ఒత్తిడి కూడా అంటువ్యాధిగా మారుతుంది.

పెను ఒత్తిడిలో ఉన్న ఉపాధ్యాయులు వారి ఒత్తిడిని చుట్టుపక్కల వారికి వ్యాప్తి చేస్తున్నారు. భావోద్వేగాలు కూడా అంటువ్యాధిలా ప్రబలడం సమాజానికి ఒకింత ప్రమాదమే. అంటే ఉద్విగ్నత కలిగిన ఉపాధ్యాయులు తమ సహోద్యోగులపై, విద్యార్థులపైనే కాకండా పరిసరాల మీదకూడా ప్రతికూల ప్రభావాన్ని చూపగలరు.ఇక్కడే పిల్లలతో పాటు మిగతా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను కూడా మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టగలవు. ఒత్తిడి మూలంగా ఉపాధ్యాయుల బోధనా నాణ్యత, తరగతి గది నిర్వహణా సామర్థ్యం, ఉపాధ్యాయలు విద్యార్థుల సంబంధ బాంధవ్యాలు పూర్తిగా దెబ్బతింటాయి. బర్న్అవుట్ సంభవిస్తుంది. ఉపాధ్యాయుల బర్న్అవుట్ మితిమీరిపోయిన చోట్ల విద్యార్థుల్లో స్ట్రెస్ హార్మోన్, కార్టిసాల్ అధికంగా నమోదవుతుంది. దీనికంతటికి కారణం కేంద్ర చలనచిత్ర ధ్రువీకరణ మండలి చైర్మన్ ప్రసూన్ జోషి విదితం చేసినట్టు విద్యార్థులు పాఠాల్ని విస్మరించి పర్సనల్ కంటెంట్ మాయలోపడిపోవడమే. తమకుతామే ఓ ప్రత్యేక శాల్తీలుగా భావిస్తూ గురువులనూ, పాఠాలనూ పెడచెవినపెట్టడమే. ఇది సోషల్ పోస్టుల యుగం. పెద్దలపైన్నే కాకుండా విద్యార్థుల మీద కూడా సోషల్ మీడియా సానుకూల, ప్రతికూల ప్రభావాలను కనబరుస్తుంది. కమ్యూనికేషన్ను మెరుగుపడటం, సమాచార భాగస్వామ్యం, విద్యాఅవకాశాలు, నెట్వర్కింగ్ అవకాశాలు ఉన్నప్పటికినీ, అపరిపక్వత, యుక్త వయస్సు, అనుభవ రాహిత్యంచేత విద్యార్థులు వ్యసనాలకు, సైబర్ బెదిరింపులకు, పరధ్యానంలోకి, తప్పుడు సమాచారం సృష్టించే కెరీర్ అగాథాల్లో కొట్టుమిట్టాడటం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో పాకిస్తాన్కు చెందిన ఇరవైఒక్క ఏండ్ల యువ విద్యాంశ రచయిత, ప్రముఖ పర్యావరణ కార్యకర్త వివేక్ భర్వాణీ 'ప్రతికూల ప్రభావాలను నివారించడానికి, సానుకూలతను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, సమతుల్య పద్ధతిలో ఉపయోగించడం చాలా ముఖ్యం. సోషల్ మీడియా సక్రమంగా వినియోగించడం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, యాజమాన్యాలు క్రియాశీలక పాత్ర పోషించాలని, ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు సోషల్ మీడియాలో లైక్లు, షేర్లతో సమయాన్ని వృథా చేయకుండా ఇ లెర్నింగ్, అధునాతన టెక్నాలజీ- స్కిల్స్పై సమయాన్ని వెచ్చించేట్టుగా సలహాలు, కౌన్సిలింగ్ ఇవ్వాలి, ఇప్పించాలి' అంటూ పర్సనల్ కంటెంట్ మోజుకు విరుగుడు సూచిస్తున్నాడు. సరే, ఎవరెన్ని చెప్పినా ను నిర్ధారించుకొని ఒక్కటొక్కటిగా క్రమం తప్పక ఆచరిస్తేనే విద్యార్థులు యువత సోషల్ మీడియాకు బానిసలు కాకుండా ఉండగలరు.

# సుప్రీం ఆగ్రహించినా ఆగని బిజెపి కుట్రలు....




**చండీగఢ్ :** సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినా చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి తీరు మారలేదు. ఆప్ కౌన్సిలర్లను ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా సోమవారం జరిగిన ఎన్నికల్లో సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బిజెపి గెలుచుకుంది. సోమవారం ఎన్నికలయ్యే వరకూ ముగ్గురు ఆప్ కౌన్సిలర్లను బిజెపి అజ్ఞాతంలోనే ఉంచింది. జనవరి 30న చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి నియమించిన ప్రిసైడింగ్ అధికారి అనిల్ మసీహ్ ఆప్ కౌన్సిలర్ల ఓట్లను చెల్లనవిగా చేసి, బిజెపి అభ్యర్థిని మేయర్‌గా ఎన్నికైనట్లు ప్రకటించడం దేశవ్యాప్తంగా విస్మయం కలిగించింది. ఆప్-కాంగ్రెస్ ఫిర్యాదుతో దీనిపై విచారణ చేసిన సుప్రీంకోర్టు బిజెపిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫలితాలను రద్దు చేసి, ఆప్-కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి కులదీప్ కుమార్‌ను మేయర్‌గా ప్రకటించింది. ఈ నేపథ్యంలో చండగీఢ్ మేయర్ ఎన్నికల్లో సీనియర్ డిప్యూటీ మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. పటిష్టమైన భద్రత మధ్య ఈ ఎన్నికలు జరిగాయి.

## సమస్యల కంటే అంబానీ వివాహ వేడుకకే ప్రాధాన్యం



**భోపాల్ :** శతకోటీశ్వరుడు ముకేష్ అంబానీ ఇంట జరిగే వివాహ వేడుకను చూపించడానికి దేశంలో ప్రధాన మీడియా స్రవంతికి సమయం ఉంది కానీ రైతుల ఆందోళన, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను చూపించ డానికి సమయం లేదని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో సోమవారం జరిగిన భారత్ జోడో న్యారు యాత్రలో ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం దేశంలో అతి పెద్ద సమస్యలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అవినీతి. అయితే మీడియా ఎందుకు రోజంతా అంబానీ వివాహం గురించే చర్చి స్తోంది. ఎవరైనా నాకు వివరించండి' అని రాహుల్ అన్నారు. 'మీరు టీవి చూసి నప్పుడు మీకు బాలీవుడ్ నటులు, కొన్నిసార్లు క్రికెటర్లు కనిపిస్తారు. మీడియాపై మీకు నియంత్రణ లేని కారణంగానే మీ సమస్యలు గురించి మాట్లాడరు' అని చెప్పారు. దేశంలోని ప్రధాన మీడియా స్రవంతి అంతా బడా పారిశ్రామికవేత్తల చేతిలోనే ఉందని విమర్శించారు. సోమవారం శివపురి నుంచి ప్రారంభమైన ఈ యాత్ర తరువాత ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రాబల్యం ఉన్న గుణ నియోజవర్గం మీదుగా సాగింది. 2019 లోక్‌సభ ఎన్నికల వరకూ కాంగ్రెస్‌లోనే ఉన్న జ్యోతిరాదిత్య సింధియా 2020 మార్చిలో బిజెపిలో చేరారు.

## లడఖ్‌కు రాజ్యాంగపరమైన రక్షణపై హామీ ఇవ్వని అమిత్ షా



**న్యూఢిల్లీ :** లడఖ్ ప్రాంతానికి రాజ్యాంగపరమైన రక్షణలపై హామీ ఇవ్వడానికి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నిరాకరించారు. ఈ విషయాన్ని లడఖ్ ప్రాంతానికి చెందిన పౌర సంఘాల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. లే%ఎ% అపెక్స్ బాడీ (ఎల్ఎబి), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ (కెడిఎ)కు చెందిన నాయకులు సోమవారం అమిత్‌షాతో సమావేశమయ్యారు. సమావేశంలో ఎలాంటి సానుకూల హామీ రాలేదని చెప్పారు. 2020 తరువాత ఈ సంఘాల నాయకులు అమిత్ షాను కలవడం ఇదే మొదటిసారి. "ఈరోజు ఎల్ఎబి, కెడిఎ సబ్‌కమిటీ హెూంమంత్రిత్వ శాఖ అధికారులు, లడఖ్ కేంద్రపాలిత సలహా దారులతో సమావేశాన్ని నిర్వహించింది. ఎలాంటి కచ్చితమైన ఫలితం లేకుండానే సమావేశం ముగిసింది. అనంతరం హెూంమంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో సబ్‌కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశం ఎలాంటి సానుకూల ఫలితాన్ని ఇవ్వలేదు. రెండు జిల్లాల ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ రెండు సంస్థలు భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తాయి" అని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో నాయకులు తెలిపారు. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఇందుకు విరుద్ధమైన ప్రకటన విడుదల చేసింది. కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌కు అవసరమైన రాజ్యాంగపర మైన రక్షణలను అందించడానికి భారత ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటనలో తెలిపింది. 2023లో ఏర్పాటైన లడఖ్ హైపవర్డ్ కమిటీ రక్షణలను అందించడానికి విధివిధానాలను చర్చిస్తోందని పేర్కొంది.

## జిల్లా, మండల స్థాయిల్లో మహా పంచాయత్‌లు

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ఈ నెల 14న జరిగే కిసాన్ మజ్దూర్ మహా పంచాయత్‌కి ముందు దేశవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిల్లో మహా పంచాయత్‌లు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపునిచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ఖేరీ లోక్‌సభ సీటు లఖింపూర్ ఖేరీ రైతుల ఊచకోత కేసులో ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా తండ్రి అజరు మిశ్రాకు బిజెపి ఇవ్వడాన్ని ఎస్‌కెఎం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 2021 అక్టోబర్ 3న శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై ఆశిష్‌మిశ్రా, అతని అనుచరులు వాహనాలు ఎక్కించి క్రూరంగా దాడి చేశారు. దీంతో, రైతులు నక్షత్ర సింగ్, లవ్ప్రీత్ సింగ్, దల్జీత్ సింగ్, గుర్వీందర్ సింగ్, జర్నలిస్ట్ రామన్ కశ్యప్ మరణించారని గుర్తు చేసింది. సెక్షన్ 102 ఐపిసి కింద అజరు మిశ్రాను తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలని, శిక్షను నిర్ధారించాలని రైతుల ఉద్యమం డిమాండ్ చేసిందని తెలిపింది. మోడీ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని, సుప్రీం కోర్ట్ జోక్యం తర్వాత, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రాను అరెస్టు చేశారని తెలిపింది. గత పదేళ్లలో ప్రజల జీవనోపాధిని అణిచివేస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రైతులు,



కార్మికులు, యువకులు, విద్యార్థులు చేపట్టిన ప్రజా ఆందోళనను అణిచివేసేందుకు బిజెపి ధనబలం, కండబలాన్ని ప్రయోగించింది. కార్పొరేట్- అవినీతి ధన బలంతో అసమ్మతిని తగ్గించడానికి, రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని అణిచివేసేందుకు, కార్పొరేట్ ప్రాయోజిత మీడియాను ఉపయోగించి ప్రధాని మోడీ గ్రాఫ్ పెంచే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. అజరుమిశ్రా అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా, మోడీ హయాంలో కార్పొరేట్-నేరసంబంధమైన బంధాన్ని బహిర్గతం చేయడానికి దేశవ్యాప్తంగా గ్రామాలలో టార్చ్ లైట్ ప్రదర్శన నిర్వహించాలని ఎస్‌కెఎం రైతులకు పిలుపునిచ్చింది.

## పాక్ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ ప్రమాణం



**ఇస్లామాబాద్ :** పాకిస్తాన్ ప్రధానిగా రెండోసారి షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ అధ్యక్ష భవనంలో జరిగిన కార్యక్రమంలో షెహబాజ్ (72)తో అధ్యక్షుడు ఆరిఫ్ అల్వి ప్రమాణం చేయించారు. దేశం ఆర్థికంగా, భద్రతాపరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో దేశ పగ్గాలను ఆయన చేపట్టారు. త్రివిధ దళాల అధిపతులు, సీనియర్ అధికారులు, దౌత్యవేత్తలు, పౌర సమాజంలో, వ్యాపార రంగాల్లో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్, పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్, పిఎంఎల్-ఎన్ కార్యకర్తలు, సింధ్ ముఖ్యమంత్రి మురద్ అలీ షా ప్రభృతులు హాజరయ్యారు. గతంలో 2022 ఏప్రిల్ నుండి 2023 ఆగస్టు వరకు సంకీర్ణ ప్రభుత్వానికి ప్రధానిగా షెహబాజ్ చేశారు. ఆ తర్వాత పార్లమెంట్‌ను రద్దు చేసి గత నెలలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. గతంలో షెహబాజ్‌చే ప్రమాణం చేయించడానికి తిరస్కరించిన అల్వి ఈసారి కూడా రాకపోవచ్చని భావించారు. అందుకుభినుంగా, ఆయన ప్రమాణం చేయించారు. సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు అధికారాన్ని పంచుకునే ఒప్పందంపై పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీల మధ్య అంగీకారం కుదిరిన తర్వాత ఈ ప్రమాణ స్వీకారం జరిగింది.

## మెక్సికో తదుపరి అధ్యక్షురాలి ఎన్నిక ప్రచారం విజయవంతం...

మెక్సికో సిటీ: మెక్సికో తదుపరి అధ్యక్షురాలిగా పోటీ చేస్తున్న క్లాడియా షీన్‌బామ్ గత శుక్రవారం చేపట్టిన ఎన్నికల ప్రచారం విజయవంతమైంది. సెంట్రల్ మెక్సికో సిటీలోని జకాలో ప్రజలతో నిండిపోయింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన దృశ్యాలు మీడియాలో విడుదలయ్యాయి. 'ప్రెసిడెంట్' అనే నినాదాలతో హెూరెత్తించారు. నేషనల్ రీజనరేషన్ మూవ్‌మెంట్ (ఎంఒఆర్ఇఎన్ఎ), లేబర్ పార్టీ (పిటి), గ్రీన్ ఎకాలజిస్ట్ పార్టీ ఆఫ్ మెక్సికో (పివిఇఎం) ల సంక్షీర్ణ కూటమి ఈ భారీ ప్రదర్శన చేపట్టింది. మెక్సికో సిటీ మాజీ చీఫ్‌గా ఉన్న క్లాడియాను అత్యధిక శాతం మంది ఇష్టపడుతున్నట్లు ఓ సర్వే తెలిపింది. ఈ ఎన్నికలు మార్పును కోరుకునేవారు, అవినీతి, నయాఉదారవిధానాలకు ప్రవేశపెట్టే వారికి మధ్య జరుగుతున్నాయని క్లాడియా పేర్కొన్నారు. ఫోర్త్ ట్రాన్స్‌ఫర్మేషన్ అమలుతో కనీస వేతనాలు రెట్టింపు అవుతాయని, అమెరికా సరిహద్దు ప్రాంతంలో మూడు రెట్లు పెరగవచ్చని పేర్కొన్నారు. రోడ్లు, రిఫైనరీస్, విమానాశ్రయాలు, రైళ్లు, పవర్ ప్లాంట్స్‌ను నిర్మించవచ్చని అన్నారు. సోలార్, నూతన పాఠశాల పుస్తకాలను ప్రవేశపెట్టవచ్చని అన్నారు. దేశం రుణాల ఊబి నుండి బయటపడుతుందని అన్నారు. తానుఎన్నికల్లో విజయం




సాధిస్తే.. దేశాభివృద్ధి కోసం 'నేషన్ ప్రాజెక్ట్ -100 పాయింట్స్'ను ప్రవేశపెడతానని అన్నారు. ఇందులో భాగంగా 60 నుండి 64 ఏళ్ల వయస్సుగల మిలియన్ కంటే ఎక్కువ మంది మహిళలకు పెన్షన్ పంపిణీ చేసే నూతన పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుత విమానయాన సంస్థ మెక్సికానా డి ఏవియాసియోన్ అభివృద్ధితో పాటు మరిన్ని విమానాశ్రయాలను నిర్మిస్తామని ప్రకటించారు. నేషనల్ రీజనరేషన్ మూవ్‌మెంట్ (ఎంఒఆర్ఇఎన్ఎ), లేబర్ పార్టీ (పిటి), గ్రీన్ ఎకాలజిస్ట్ పార్టీ ఆఫ్ మెక్సికో (పివిఇఎం) ల సంక్షీర్ణ కూటమి ఈ భారీ ప్రదర్శన చేపట్టింది.

## మానవ సంబంధాలన్నీ ఆర్థికమేనా?

ఒకప్పుడు సమాజంలో ఎవరికైనా ఆపదవస్తే ఒకరికి ఒకరు తోడుగా ఉండేవారు. నేడు పరిస్థితులు మారిపోయాయి మనకెందుకులే అనుకునే సంస్కృతి సమాజంలో పెరిగిపోయింది. వ్యక్తి ఎంత సేపు ఆర్థిక సంబంధాలు కోసం మాత్రమే మానవ సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు ఒకరితో మనం కలిసి ఉంటే మనకు వారు ఏ విధంగా ఉపయోగపడతారు అనే ఆలోచన సమాజంలో పెరిగిపోయింది. చివరికి కుటుంబ సభ్యుల అనుబంధాలు కూడా ఆర్థిక సంబంధాలుగా మారిపోవడం చాలా దురదృష్టం. ఈ పరిణామం మానవ సంబంధాలపై చాలా ప్రభావం చూపుతుంది. బంధువుల్లో ఒకరు చనిపోతే వారి చుట్టాలు సోషల్ మీడియాలో శ్రద్ధాంజలి ఘటించారు. ప్రత్యక్షంగా వారి ఇంటికి వెళ్ళి ఓదార్చిన సందర్భం లేదు కనీసం ఫోన్‌లోనైనా పలకరించలేదు. అన్నదమ్ముల్లో ఒకరి పుట్టినరోజు ఇంకొకరు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. దగ్గరి స్నేహితుల్లో ఒకరి ఇంట్లో పెండ్లి ఉంది పెండ్లి కార్డు వాట్సప్ గ్రూప్‌లో పెట్టారు. రోజు కలిసే వారే కాని భౌతికంగా ఆహ్వానించలే. ఒకే కాలనీలో ఉండే వారిలో ఒకరికి ఆపద వచ్చింది వెంటనే సోషల్ మీడియాలో పెట్టారు. కాని సహాయం చేయడంలో వెనుకంజ, ఇదేమిటంటే సోషల్ మీడియాలో పెడితే ఎవరో ఒకరు సహాయం చేస్తారు అంటారు. వారు మాత్రం చేయరట. మానవ సంబంధాలు, ఆప్యాయతలు, అనుబంధాలు ఇలా ఎందుకు మారాయి? ఒకే ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పలకరింతలు మాని వాట్సాప్ సందేశాలు పంపుకోడం దేనికి సంకేతం? వీళ్ళందరితో మాట్లాడితే సోషల్ మీడియాలో పెట్టాం కదా అంతకన్నా ఏం చేస్తాం మరి అనడం ద్వారా మానవ సంబంధాలకి వారు ఇస్తున్న విలువేంటి? ఉమ్మడి కుటుంబాల్లో కుటుంబ సభ్యులందరూ కలిసి ఉండేవారు. ఆ కుటుంబంలో ఉండే పెద్దవారు కుటుంబ సభ్యులకు తెలియకుండానే వ్యక్తిత్వ వికాస బోధన చేసేవారు. వారి ప్రవర్తన చూసి పిల్లలు నేర్చుకునే వారు. భవిష్యత్తులో సమాజంలో ఏ విధంగా ఉంటే మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారో వారికి దిశనిర్దేశం చేసేవారు. నేటి ఆధునిక యుగంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడ్డాయి. ఈ కేంద్రక కుటుంబాలలో వ్యక్తిగత స్వార్థాలు పెరిగాయి. సమాజంలోని మిగతా కుటుంబాలతో సంబంధాలు, అనుబంధాలు తగ్గిపోయాయి. గతంలో కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు కలిసినప్పుడు మనస్ఫూర్తిగా వారి అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్‌కి బాటలు వేసుకుంటూ ఆనందంగా, సంతోషంగా గడిపేవారు. నేడు పూర్తిగా పరిస్థితులు మారిపోయాయి. అందరూ కలిసినప్పుడు భౌతికంగా మాట్లాడుకోకుండా స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తూ విలువైన కాలాన్ని సోషల్ మీడియాలో దుర్వినియోగం చేస్తూ అనుబంధాలకు, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. ఆధునిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా మారడానికి ప్రధాన కారణాలు తను మాత్రమే ఎదగాలని వ్యక్తిగత స్వార్థం, సామాజిక స్పృహ లోపించడం, సోషల్ మీడియా, ఉమ్మడి కుటుంబాలకు దూరంగా ఉండడం మొదలగునవి. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంభాషణల వల్ల వారిద్దరి మధ్య మానవ సంబంధాలు బలపడే అవకాశాలు ఉన్నాయి. సోషల్ మీడియా ప్రభావానికిలోనై ప్రజలు భౌతికంగా సంభాషించడం మానేసి చాలా రోజులైంది. వారి హావభావాలకు వేదికగా సోషల్ మీడియాను బాగా వాడుకుంటున్నారు. వారి సంతోషం, బాధలు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, యూ ట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్, షేర్ చాట్ వంటి సోషల్ మీడియా సాధనాలలో ఎక్కువ సమయం గడుపుతూ భౌతికంగా వ్యక్తుల మధ్య ఉండే సంభాషణలు, ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలకు, అనుబంధాలకి దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమాలలో ఉండే స్నేహితులే వారికి నిజమైన స్నేహితులుగా భావిస్తున్నారు. తద్వారా భౌతికంగా విద్యార్థి దశలో, ఉద్యోగంలోనూ సామాజిక జీవనంలో కూడా స్నేహితులకు దూరమవుతున్నారు. సామాజిక మాధ్యమంలో పోస్టులు పెడుతూ వాటిలో వచ్చే లైకులు, కామెంట్లను చూసి సంబరపడిపోతున్నారు. అవి రాకపోతే బాధపడుతున్నారు. మానసికంగా కుంగిపోతున్నారు. ప్రత్యక్ష అనుభూతులకు దూరమవుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల్లో నిజాలు గోరంతయితే దాన్ని కొండంతగా చూపించే పద్ధతికి అలవాటుపడుతున్నారు. ఊహా లోకంలో విహరిస్తున్నారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు సోషల్ మీడియాలో చూపెడుతున్నారు. ఇది వ్యక్తి సమగ్ర అభివృద్ధికి,వి కాసానికి గొడ్డలి పెట్టులాంటిది. స్టేట్ ఆఫ్ మొబైల్ -2023 ప్రకారం భారతీయులు ప్రతిరోజు సగటున ఐదు గంటల పాటు స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు. అత్యధికంగా స్మార్ట్ ఫోన్లను ఉపయోగిస్తున్న వారిలో ప్రపంచంలోనే ఎనిమిదవ స్థానంలో భారతీయులు ఉన్నారు. విలువైన కాలాన్ని సోషల్ మీడియాలో వృథా చేసస్తా గడిపేస్తున్నారు. భారతీయ జనాభాలో యాక్టివ్ సోషల్ మీడియా ఉపయోగిస్తున్న ప్రజలు 33.4%. వీరు దాదాపుగా 2.6 గంటలు ప్రతీ రోజు సోషల్ మీడియాలో గడుతున్నారు. ఇది గమనించిన రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో సోషల్ మీడియా వేదిక ద్వారానే అత్యధిక ప్రచారం చేయనున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సోషల్ మీడియానే అధికంగా వాడాయి. ఎన్నికల టైంలో ప్రజలు ఇంకా ఎక్కువ కాలం సోషల్ మీడియాలో గడిపే అవకాశం ఉంది. ప్రజల అవసరాలను గమనించిన సోషల్ మీడియా కంపెనీల యజమానులు వారి కాసుల పంట పండించుకుంటున్నారు. కోట్లకు పడగెత్తుతున్నారు.

# డ్రై ఫ్రూట్స్ తినేటప్పుడు ఈ తప్పులు చేస్తున్నారా....



రోజువారీ పనులను చురుకుగా చేసుకునేందుకు, అలాగే బలంగా ఉండటానికి డ్రై ఫ్రూట్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. డ్రై ఫ్రూట్స్‌తో రోజు ప్రారంభించడం వల్ల రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. నిజానికి డ్రై ఫ్రూట్స్‌లో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం నుండి అలసట, బలహీనతను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఎముకలను బలోపేతం చేసి, రోగ నిరోధక శక్తిని కూడా బలోపేతం చేసే కొన్ని డ్రై ఫ్రూట్స్ ఉన్నాయి. డ్రై ఫ్రూట్స్ తినడానికి సరైన సమయం చాలా మందికి తెలిసుండదు. కొంతమంది ఖాళీ కడుపుతో డ్రై ఫ్రూట్స్ తింటారు. దాని వల్ల లాభాలకు బదులు నష్టాలను చవిచూస్తుంటారు. డ్రై ఫ్రూట్స్ తప్పుడు పద్ధతిలో తినడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కిస్మిస్..: ఎండుద్రాక్షలో షుగర్ పుష్కలంగా ఉంటుంది. ఖాళీ కడుపుతో లేదా ఉదయాన్నే ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శరీరంలో బ్లడ్ షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇప్పటికే మధుమేహం ఉన్నవారు ఖాళీ కడుపుతో ఎండుద్రాక్ష అస్సలు తినకూడదట. దీనితో పాటు కొంతమందికి కొన్నిరకాల అలెర్జీలు కూడా వస్తాయట. అందుకే వైద్యుడిని సంప్రదించకుండా ఎండుద్రాక్ష తినకూడదని చెబుతున్నారు. ఖర్జూరం..: ఖర్జూరం తింటే వేడి కలుగుతుంది. అందుకే వేసవి కాలంలో వీటిని తినకూడదని డైటీషియన్లు చెబుతున్నారు. అలాగే అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు ఖాళీ కడుపుతో ఖర్జూరాన్ని తినకూడదు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు ఖాళీ కడుపుతో ఖర్జూరాన్ని తినకూడదని చెబుతున్నారు.

# ఔషధంగా మారే ప్రత్యేకమైన స్వీట్...




చాలామంది స్వీట్లు తినడానికి ఎంతగానో ఇష్టపడతారు. ముఖ్యంగా పండుగల సమయంలో ఇష్టమైన స్వీట్లను చేసుకుని తింటారు. అయితే స్వీట్లు ఎక్కువగా తినడం వలన ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఆరోగ్యంగా ఉండాలనుకుంటే స్వీట్లకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు మనం మాట్లాడునే స్వీట్ కాస్త భిన్నమైంది. ఈ స్వీట్ తినడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తడం పక్కన పెడితే ఆరోగ్యాన్ని పెంచుతాయట. ఈ స్వీట్ తింటే అనేక ప్రయోజనాలు కలుగుతాయట. ఎవరైనా ఈ స్వీట్ ను తినొచ్చంటున్నారు. మరి ఆ స్వీట్ ఏంటో దాని వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. లికోరైస్ అనే స్వీట్ గురించి ఇప్పుడు చెప్పుకుందాం. ఈ స్వీట్ ను తినగానే కడుపులోకి వెళ్లిన తర్వాత ఔషధంగా పనిచేస్తుందని కొంతమంది నిపుణులు పేర్కొంటున్నారు. ఈ స్వీట్‌లోని మరో ప్రత్యేకత ఏంటంటే దీన్ని తినొచ్చు, తాగొచ్చంట. ఈ స్వీట్‌ని చాలామంది హెర్బల్ మెడిసిన్‌గా ఉపయోగిస్తారట. దీని ద్వారా క్యాన్సర్ కణాలు కూడా తగ్గుముఖం పడతాయంటున్నారు నిపుణులు. ఇది పశ్చిమ ఆసియా, దక్షిణ ఐరోపాకు చెందిన స్వీట్. దీనిని చాలా కాలంగా యూరప్ ప్రజలు స్వీట్‌గా ఉపయోగిస్తున్నారు.

## సోడా అధికంగా తాగుతున్నారా



ప్రస్తుతం ఎండలు దంచికొడుతున్నాయి. మార్చి మొదలుకాగానే ఎండ వేడి మొదలైంది. దీంతో చాలా మంది ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి చల్లగా ఏదైనా తాగడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. ముఖ్యంగా సోడా ఆరోగ్యానికి చాలా మంచిదని ఎక్కువగా సోడా తాగుతుంటారు. అయితే కిడ్నీ సమస్యలు ఉన్నవారు అస్సలే సోడా తాగకూడదు అంటున్నారు వైద్యులు. రోజూ ఒక సోడ డ్రింక్ తాగడం వలన అది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుందంట. రోజుకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఇలాంటి సాఫ్ట్ డ్రింక్స్ తాగే వ్యక్తులు, వాటిని ఎప్పుడూ తాగని వారి కంటే దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి బారిన పడే అవకాశం 20 శాతం ఎక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. అయితే సోడా రోజులో రెండు లేదా మూడు సార్లు తాగడం వలన అధిక రక్తపోటు, రక్తహీనత, ఎముకల వ్యాధి, గుండె జబ్బులాంటివి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నదంట. అందువలన ఎండ వేడి నుంచి తప్పించుకోవడానికి అతిగా సోడా తాగకూడదని, దాని ప్రత్యామ్నాయం తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

## ఉదయాన్నే కాఫీ తాగుతున్నారా



ఉదయాన్నే కాఫీ తాగడం చాలా మందికి ఇష్టం ఉంటుంది. మార్నింగ్ కాగా, కాఫీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపిస్తారు. ఇకొంత మంది అసలు బ్రష్ కూడా చేయకముందే కాఫీ తాగుతారు. అయితే ఇలా పొద్దున్నే పరగడుపున కాఫీ తాగడం వలన అనారోగ్య సమస్యలకు స్వాగతం పలుకుతున్నట్లే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే కాఫీలో కెఫిన్ అధికంగా ఉంటుంది. ఇది , న్యూరోట్రాన్స్‌మిటర్ అయిన అడెనోసిన్ , మెదడులోని రిసెప్టర్స్‌తో బైండ్ కాకుండా అడ్డుకుంటుంది. అడెనోసిన్ మగతను ప్రోత్సహిస్తుంది. దీనిని అడ్డుకోవడం వల్ల శరీరంలోని అలసట మాయమవుతుంది. అందుకే కాఫీ తాగినప్పుడు, అందులోని కెఫిన్ కారణంగా అలసట అనుభూతిని తాత్కాలికంగా పోతుంది. దీంతో మరింత యాక్టివ్‌గా ఉంటారు. అయితే ఇలా మనం ఉదయాన్నే కాఫీ తాగినప్పుడు అది కొద్ది సేపటి తర్వాత అలసట, కళ్లు తిరడగం లాంటిది జరుగుతుందంట. అంతే కాకుండా మహిళలు మార్నింగ్ పరగడుపున టీ తాగడం వలన నెలసరిలో చాలా సమస్యలు ఎదురవుతాయంట. అలాగే మన శరీరంలో కెఫిన్ ఎక్కువై, ఇబ్బందులు ఎదురవుతాయంట. అందువలన ఉదయం పరగడపున కాకుండా కాస్త టైం తీసుకొని కాఫీ తాగడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంట. మార్నింగ్ లేవగానే కాఫీ తాగకూడదంటున్నారు వైద్యులు. పొద్దున్నే కాకుండా, రోజులో ఇతర సమయాల్లో కాఫీ తాగాలని వారు సూచిస్తున్నారు. దీంతో శరీరంలోని సహజమైన అడెనోసిన్ స్థాయిలు పెరిగేలా చేస్తుందంట.

# పెరుగు తింటే ప్రమాదమా....




వేసవి కాలం ప్రారంభం కాగానే చాలామంది పెరుగు తినడం ప్రారంభిస్తారు. అద్భుతమైన రుచి, చల్లదనం కారణంగా ప్రజలు దీన్ని ఎంతగానో ఇష్టపడతారు. ఈ సీజన్‌లో పెరుగు తినడం వల్ల అలసట, బలహీనత, వేడి కారణంగా వచ్చే చర్మ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వేసవి కాలంలో శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉండే వాటిని మనం ఆహారంలో చేర్చుకోవాలి. అయితే కొంతమంది వేసవి కాలంలో అధికంగా పెరుగు తినడం ప్రారంభిస్తారు. ఇది వారికి హాని కలిగిస్తుందని చెబుతున్నారు వైద్య నిపుణులు. పెరుగులోని పోషకాలు..: ప్రోటీన్, కార్బోహైడ్రేట్, కాల్షియం, విటమిన్ బి6, విటమిన్ సి, ఎ వంటి అనేక రకాల పోషక మూలకాలు పెరుగులో ఉన్నాయి. చాలా పోషకాలు ఉన్నప్పటికీ పెరుగు కొంతమందికి హానికరం. ఇది వారి శరీరంలో నొప్పి, తిమ్మిర్లు, వాపులకు కారణమవుతుంది. పెరుగులో యూరిక్ యాసిడ్ పుష్కలంగా దొరుకుతుంది. దీని వల్ల కొంతమందికి హాని కలుగుతుంది.

# చల్లటి రొట్టెలు ఆరోగ్యానికి మంచిదా...!



రొట్టెలు మన ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగం. సాధారణంగా గోధుమ పిండితో చేసిన రొట్టెలకు, జొన్న రెట్టెలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. కానీ గోధుమలతో పాటు మొక్కజొన్న, జొన్న, మినుములతో చేసిన రొట్టెలు కూడా ఇష్టపడతారు. ప్రజలు సాధారణంగా అల్పాహారంలో లేదా భోజనంలో రొట్టెలను తింటూ ఉంటారు. అయితే చాలా సార్లు రాత్రిపూట తయారు చేసిన రొట్టె మిగిలిపోతుంది. అప్పుడు వాటిని మూగజీవాలకు తినిపిస్తుంటారు. అయితే తాజా రొట్టె కంటే చల్లటి రొట్టె ఎక్కువ ప్రయోజనకరమైనదని నిపుణులు చెబుతున్నారు. మరి చల్లటి రొట్టెలను ఎవరు తినాలి, ఎలా తినాలి అది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. తాజా రొట్టె కంటే చల్లటి రొట్టెల్లో పోషక విలువలు ఎక్కువ అని వైద్య నిపుణులు చెబుతున్నారు. రొట్టె చేసి 10 నుండి 12 గంటలు దాటితే అందులో RS అంటే రెసిస్టెంట్ స్టార్చ్ పెరుగుతుందట. ఈ స్టార్చ్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. 10 నుండి 12 గంటల క్రితం చేసిన రొట్టెని ఎటువంటి సందేహం లేకుండా తినొచ్చంటున్నారు. రెసిస్టెంట్ స్టార్చ్ అనేది మీ శరీరం జీర్ణక్రియ, బరువు తగ్గడం, వ్యాధి నివారణ, ఇతర విధులకు సహాయపడే ఒక రకమైన పోషకం. ఇది ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం. మధుమేహం : మధుమేహంతో బాధపడేవారు చల్లటి రొట్టెలను తినాలని చెబుతున్నారు. డయాబెటిక్ రోగులకు రెసిస్టెంట్ స్టార్చ్ చాలా ముఖ్యం. ఇది శరీరంలో ఇన్సులిన్ స్పైక్‌ను అనుమతించదు.

## ఎసిడిటీతో బాధపడుతున్నారా?




దాదాపు ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఎసిడిటీ సమస్యను ఎదుర్కొనే ఉంటారు. మరికొంతమంది మాత్రం ప్రతినిత్యం ఈ సమస్యను ఎదుర్కొంటూనే ఉంటారు. ఇది జీర్ణవ్యవస్థకు సంబంధించిన సాధారణ సమస్య. ఆయిల్, స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల పొట్టలో పిత్తం పెరుగుతుందని, దీని వల్ల ఎసిడిటీ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల పుల్లటి త్రేనుపు, కడుపులో మంట వంటి సమస్యలు కూడా వస్తాయని చెబుతున్నారు. అయితే ఒక్కోసారి తినే సమయం వల్ల కూడా సమస్య రావచ్చునట. ఈ రోజుల్లో సరైన జీవనశైలి లేకపోవడంతో ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. సమయానికి ఆహారం తీసుకోకపోతే గ్యాస్ సమస్య కూడా వస్తుందట. ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం చేసే అలవాటు లేని వారికి ఈ సమస్య తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు. అలాంటి వారికి మధ్యాహ్నం భోజనం తర్వాత కడుపు భారంగా అనిపిస్తుందట.

భోజనం తర్వాత అసిడిటీ..: లంచ్ తర్వాత ఎసిడిటీ సమస్యను ఎదుర్కోవలసి వస్తే ఈ సమస్యల వెనుక గల కారణాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. మధ్యాహ్న భోజనంలో చేసే కొన్ని పొరపాట్ల వల్ల గ్యాస్ సమస్యలు ఎక్కువగా వస్తాయి. చాలా సార్లు ఆహారాన్ని పెద్ద ముద్దలుగా తింటారు. అలా తినడం వలన కడుపులో సులభంగా జీర్ణం కాదు. దాంతో కడుపులో యాసిడ్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని కారణంగా ఆమ్లత్వం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

**ఇది కూడా కారణం..:**

మధ్యాహ్న భోజనానికి ముందు మధ్యమధ్యలో నీరు తాగడం వల్ల కడుపులోని జీర్ణక్రియ ఎంజైమ్‌లకు హాని కలుగుతుందని నిపుణుల అభిప్రాయం. ఫలితంగా యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు మొదలవుతాయి. కూరగాయలు, ఫైబర్ జీర్ణక్రియకు ఎంతగానో ఉపయోగపడతాయి.

# గుమ్మడికాయతో మెరిసిపోయే చర్మం..



గుమ్మడికాయ అనేక పోషకాలతో కూడిన కూరగాయ. అయినప్పటికీ చాలా మంది దీన్ని తినడానికి ఇష్టపడరు. అయితే కొంతమంది కొన్ని కూరగాయలు కోసేటప్పుడు అందులోని గింజలను చెత్తగా భావించి పారేస్తుంటారు. అయితే కూరగాయలలో లభించే గింజలు చర్మ సంరక్షణలో అనేక రకాలుగా ఉపయోగపడతాయని చర్మవైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే గుమ్మడికాయ గింజలను కూడా పారేస్తూ ఉంటారు. మరి గుమ్మడిగింజలతోనే కాదు గుమ్మడి కాయతో కూడా చర్మ సౌందర్యం పెరిగిపోతుందని చాలా మందికి తెలిసి ఉండదు. దీన్ని మీరు చర్మసంరక్షణలో మాత్రమే కాకుండా హెయిర్ కేర్, బాడీ స్క్రబ్ గా కూడా సిద్ధం చేసుకోవచ్చు. గుమ్మడికాయను ఉపయోగించడం ద్వారా మీరు మెరిసే చర్మాన్ని ఎలా పొందవచ్చో ఇప్పుడు చెప్పుకుందాం. గుమ్మడికాయ ఫేస్ ప్యాక్..: గుమ్మడికాయ ఫేస్ ప్యాక్ చేయడానికి ముందుగా దాని పేస్ట్‌ను సిద్ధం చేయండి. ఆపై తేనె, పాలు కలిపి ఫేస్ మాస్క్‌ను సిద్ధం చేయండి. ఇది ముఖంలోని మృతకణాలను తొలగించి చర్మం లోపల నుంచి మెరిసేలా చేస్తుంది.



# అల్లు అర్జున్ నటనంటే ఎంతో ఇష్టం


## నటి సమంత హాట్ కామెంట్స్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌పై ప్రశంసల వర్షం కురిపించింది అగ్ర కథానాయిక సమంత. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ వీడియోలు వైరల్‌గా మారాయి. ఇటీవల ఓ కాలేజీ ఫెస్ట్‌లో పాల్గొన్న సమంతను కొందరు స్టూడెంట్స్ 'నటనలో మీకు స్ఫూర్తి ఎవరు?' అని అడిగారు. 'యాక్టింగ్‌లో నాకు అల్లు అర్జున్ స్ఫూర్తి అని సమాధానమిచ్చింది. తనతో కలిసి మరోసారి సినిమా చేయాలనుకుంటున్నా. ఎందుకంటే యాక్టింగ్ బీస్ట్‌గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు బన్నీ' అని ఆమె అన్నారు. ప్రస్తుతం ఈ వీడియోలను బన్నీ ఫాన్స్ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. గతంలోనూ ఓ సందర్భంలో సమంత ఇదే విషయాన్ని చెప్పింది. అల్లు అర్జున్ తన సూపర్ హీరో అని చెప్పింది. వీళ్లిద్దరూ కలిసి 'సన్ ఆఫ్ సత్యమూర్తి'లో నటించారు. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా చక్కని విజయాన్ని అందుకొంది. అలాగే సుకుమార్ డైరెక్షన్‌లో వచ్చిన 'పుష్ప'లో అల్లు అర్జున్, సమంత 'ఊ అంటావా..' పాటకు స్టెప్పులేశారు. ఈ పాట పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని ఓ ఊపు ఊపింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప: ది రూల్' రూపొందుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా ఆగస్టు 15న విడుదల కానుంది. ఇందులోనూ ఓ ఐటెమ్ సాంగ్ ఉందని టాక్. అయితే ఇందులో ఆ పాటలో సమంత కనిపిస్తారా లేక వేరే హీరోయిన్ ఎవరైన కనిపిస్తార అన్నది తెలియాల్సి ఉంది.




# ప్రభాస్‌తో మళ్లీ సినిమా చేయాలని ఉంది

భీమా చిత్ర విశేషాలను పంచుకున్న గోపీచంద్ విజయం కోసం పరితపిస్తున్న నటుల్లో గోపీచంద్ ఇప్పుడు 'భీమా' అనే సినిమాతో మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ సినిమా విడుదలవుతోంది, ఈ సినిమా నేపథ్యం పరశు రామ క్షేత్రం అని చెప్పారు. డిసెంబర్‌లో విడుదల చెయ్యాలని అనుకున్నా..అప్పట్లో 'సలార్' లాంటి పెద్ద సినిమా రావటం వల్ల వాయిదా వేసుకున్నారు. జనవరిలో కూడా పండగ సినిమాలు చాలా వున్నాయి, ఇక ఆలా వాయిదా పడుతూ ఇప్పుడు మార్చి 8, మహా శివరాత్రికి విడుదల కానుంది. 'భీమా' సినిమా గురించి గోపీచంద్ మాట్లాడుతూ 'ఈ సినిమా అన్ని భావోద్వేగాలు కలగలిపిన ఒక వాణిజ్యపరమైన సినిమా. తప్పకుండా ఆడుతుంది అనే నమ్మకం మాత్రం వుందని చెప్పారు. దర్శకుడు హర్ష ఈ కథ నాకు చెప్పేటప్పుడు, భీమా పాత్రకి నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఇంతకు ముందు పోలీసాఫీసర్ పాత్రలు చేసినా అందులో కథ అంతా ఆ పోలీసు పాత్ర చుట్టూ తిరుగుతాయి, కానీ ఇందులో అలా కాదు, వేరేలా ఉంటుంది, ఒక చిన్న సెమి ఫాంటసీ కూడా ఉంటుంది, ఆ పాయింట్ కొత్తగా ఉండటమే కాకుండా నాకు బాగా నచ్చి ఈ సినిమా చేసాను అని గోపీచంద్ చెప్పారు.'భీమా'లో కూడా రెండు పాత్రలు ఒకటి పోలీసాఫిసర్, రెండోది ఒక శక్తివంతమైన పాత్ర వున్నాయి. 'అఖండ' సినిమాతో ఈ 'భీమా' పోల్చడం నాకైతే మంచిదే అనిపిస్తుంది. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు వున్నాయి, అలాగే వినోదాత్మక సన్నివేశాలు కూడా చాలా వున్నాయి. దీనికితోడు మంచి భావోద్వేగాలు వున్నాయి. పోరాట సన్నివేశాలలో హీరో వెళ్లి పది ఇరవై మందిని కొడితే ప్రేక్షకుడు చాలా బోర్ ఫీల్ అవుతాడు, ఒక సెన్స్ లేకుండా పోతుంది, అదే అందులో ఒక భావోద్వేగం వుండి, ఆ పోరాట సన్నివేశం చేస్తే, చేసేవాళ్ళకి, చూసే వాళ్ళకి కూడా హత్తుకుంటుంది.




# శరవేగంగా దేవర చిత్ర నిర్మాణం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకుడు. కొంతగ్యాప్ తర్వాత మళ్లీ ఈ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుగుతుంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేక సెట్‌లో కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు శివ. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే సన్నివేశాలను ఎన్టీఆర్, మురళీశర్మ తదితరులపై చిత్రీకరణ చేస్తున్నారు. దాంతోపాటు పలు యాక్షన్ సన్నివేశాలు కూడా అక్కడ ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ఓ ప్రమాదంలో గాయాలపాలు కావడంతో ఆయన కొద్దిరోజులుగా రెస్ట్‌లో ఉన్నారు. కోలుకుని సెట్‌లో అడుగుపెట్టడానికి ఇంకాస్త సమయం పడుతుందని సమాచారం. ఆయన కోసమే షూటింగ్‌కు కాస్త గ్యాప్ ఇచ్చారు. ఆలస్యం కావడంతో ప్రస్తుతం తారక్‌తోపాటు ఇతర తారాగణంపై గ్రామీణ నేపథ్యంలో సాగే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ చిత్రం మొదటి పార్ట్‌ను ఈ ఏడాది ఏప్రిల్ 5న విడుదల చేయాలనుకున్నారు. కానీ పలు కారణాల చేత అక్టోబర్ 10 తేదీకి వాయిదా పడింది. ఇందులో ఎన్టీఆర్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే ఆమెపై కీలక సన్నివేశాలు షూట్ చేశారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి మిక్కిలినేని సుధాకర్, కొసరాజు హరికృష్ణ నిర్మాతలు. దేవి శ్రీ ప్రసాద్ నిర్మిస్తున్నారు.

# అందాల ఆరబోతలో పోటీపడుతున్న రాశీఖన్నా

రా
శీ
ఖ
న్నా

టాలీవుడ్ సుందరి రాశీ ఖన్నా అందాల ప్రదర్శనలో ఏమాత్రం తగ్గడం లేదు. రోజురోజు అంతకుమించి అనేలా దూసుకెళు తుందే తప్పితే ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌ను సైడ్‌కు పెట్టి పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన ఈ ముద్దుగుమ్మ అక్కడ పోటీలో నిలబడేందుకు, అవకాశాలు పట్టేయడానికి గ్లామర్ డోస్ పెంచుతూ పోతూ ఇక్కడ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెడుతోంది.వారం రోజుల క్రితం అసలు బట్టలు ఉన్నాయా లేవా అనే విధంగా బట్టలు వేసుకుని ఫొటోషూట్లు చేసిన ఈ చిన్నది.. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో అందాల ప్రదర్శన చేసి అభిమానులకు కనులవిందు చేసింది.తాజాగా రెడ్ అవుట్ ఫిట్‌లో డ్రెస్‌ను జార విడిచి మరి అందాలను చూపిస్తూ మెస్మరైజ్ చేసింది. దీంతో అభిమానులు సినిమాలు లేకున్నా ఫర్లేదు మూడు రోజులకోసారి ఈ మాత్రం దర్శనం ఇస్తే చాలు అనేంత వరకు ఫ్యాన్స్ వెళ్లి పోయారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్ధార్థ్ మల్హోత్రా తో కలిసి యోధ అనే వార్ ఓరియంటెడ్ సినిమాలో నటించగా అది త్వరలో విడుదలకు రెడీ అయింది. ఇక తెలుగులో డీజే టిల్లు స్టార్ జొన్నలగడ్డ సిద్దుతో కలిసి చేస్తున్న తెలుసుకదా అనే చిత్రం తప్పితే మరో చిత్రానికి సంతకం చేయలేదు.ఇక హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ పార్ట్2 లో నటించనుంది.




# భారతదేశ జీడీపీ వృద్ధి అంచనాలను భారీగా పెంచిన అంతర్జాతీయ రేటింగ్ సంస్థ

ముంబయి: డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో భారత్ ఆర్థికాభివృద్ధి అందరి అంచనాలను మించిపోయింది. విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) 8.4 శాతం వృద్ధిచెందింది. తయారీ రంగం రెండంకెల్లో వృద్ధిచెందడం, మైనింగ్, నిర్మాణ రంగాలు మంచి పనితీరును కనపర్చడంతో ఈ వృద్ధి రేటు సాధ్యపడింది. మాంద్యం బారిన పడే అవకాశం లేని కొన్ని దేశాలు ఉన్నాయి. ఐరోపాలో అతిపెద్ద దేశాల్లో ఒకటైన జర్మనీ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద సూపర్ పవర్ అయిన అమెరికా ఆర్థిక గణాంకాలు అంత బాగా లేవు. మూడో త్రైమాసిక గణాంకాలను పరిశీలిస్తే.. భారత్ వృద్ధిరేటు 8 శాతం దాటిందంటే ఎవరూ నమ్మలేకపోతున్నారు. ఈ కారణంగా, అమెరికన్ ఆర్థిక సంస్థలు మొత్తం సంవత్సరానికి భారతదేశ వృద్ధి అంచనాలను పెంచాయి. కొద్ది రోజుల క్రితం, జర్మనీలోని అతిపెద్ద బ్యాంకులలో ఒకటైన డ్యుయిష్ భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను పెంచింది. అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ అయిన మూడీస్ తన అంచనాలను ఎంతవేరకు పెంచిందని గణాంకాల నుండి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం? రేటింగ్ ఏజెన్సీ మూడీస్ సోమవారం 2024 ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జిడిపి వృద్ధి అంచనాను 6.1 శాతం నుండి 6.8 శాతానికి పెంచింది. డిసెంబర్ త్రైమాసికంలో భారతదేశ జిడిపి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని అంచనాలను మించిపోయింది. రాయిటర్స్, ఇద్దరు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ.. జీడీపీని పెంచడానికి సబ్సిడీలు గణనీయంగా తగ్గడం దీనికి కారణమని పేర్కొంది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 8.4 శాతం చొప్పున వృద్ధి చెందింది. ఇది ఒకటిన్నర సంవత్సరాలలో అత్యంత వేగవంతమైనది. రాయిటర్స్ సర్వేలో వేగం 6.6 శాతంగా అంచనా వేయబడింది.




## ఆన్లైన్ షాపింగ్ పెరగడానికి కారణం ఇదే..



**ముంబయి :** ఈ మధ్యకాలంలో ఆన్లైన్ షాపింగ్ అంటే క్రేజ్ బాగా పెరిగిపోయింది. బిజీ లైఫ్‌లో షాపింగ్ మాల్ కెళ్ళి షాపింగ్ చేయడం అంత ఈజీ పని కాదు. అందుకని చాలామంది ఆన్లైన్‌ని ఆశ్రయిస్తున్నారు.గుండు పిన్నిస్ నుంచి టీవీ, ఫ్రిడ్జ్ లాంటివి అన్ని ఆన్లైన్లో అందుబాటులో ఉంటున్నాయి. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫీచర్స్‌తో వస్తున్న అన్ని వస్తువులు ఆన్లైన్లో విరివిగా లభిస్తున్నాయి. దీంతో చాలామంది ఆన్లైన్‌ని ఎక్కువగా ప్రిఫర్ చేస్తున్నారు. ఆన్లైన్ షాపింగ్‌కు పెరిగిన క్రేజ్‌తో దాదాపు దేశంలో 60 శాతంకి పైగా యాప్స్ ద్వారా ఆన్లైన్ షాపింగ్ చేస్తున్నారని ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ ఇండియా తాజాగా విడుదల చేసిన రిపోర్టులో వెల్లడైంది. దాదాపుగా గత కొన్ని సంవత్సరాలలో 12 కోట్లకు పైగా ఆన్లైన్ షాపింగ్ చేశారని రిపోర్టు తెలిపింది. ఈ రిపోర్టు ప్రకారం బయట షాపింగ్ మాల్?లో అందుబాటులో ఉండే స్టాక్ చాలా తక్కువగా ఉండడం లేక లేటెస్ట్ స్టాక్ అందుబాటులో లేకపోవడం కారణంగా చాలామంది ఆన్లైన్ షాపింగ్ వైపు చూస్తున్నారని రిపోర్ట్ తెలిపింది. ఆన్లైన్ షాపింగ్ లో లేటెస్ట్, పాపులర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా అందుబాటులో ఉండడం వాటికి డిస్కౌంట్లు, రిఫండ్స్, రివ్యూస్ ,రేటింగ్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో ఆన్లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య బాగా పెరుగుతుంది అని రిపోర్ట్ వెల్లడించింది. ఈ మధ్యకాలంలో మేజర్ మెట్రో సిటీస్ తో పాటు శివారు ప్రాంతాలకి, చిన్నచిన్న సిటీ లకు ఈ ఆన్లైన్ షాపింగ్ విస్తరించిందని తెలిపింది. దేశవ్యాప్తంగా వివిధ వర్గాలకు చెందిన 200 మందిని సర్వే చేసి pwc ఇండియా పేర్కొంది.పెరిగిన ఆన్లైన్ షాపింగ్ కి ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ ,యూట్యూబ్ లాంటి సోషల్ మీడియా ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయని పేర్కొంది. ఇలా సోషల్ మీడియాలో చూసి కొత్త బ్రాండ్స్?తోపాటు ఆన్లైన్ ట్రై చేసేవారు 62 శాతం మంది ఉన్నారని ఆ నివేదిక వెల్లడించింది.

## టాటా మోటార్స్.. రెండు కంపెనీలుగా




**న్యూఢిల్లీ :** టాటా మోటార్స్‌ను రెండు వేర్వేరు నమోదిత సంస్థలుగా విభజించాలనే ప్రతిపాదనకు సోమవారం బోర్డు ఆమోదం తెలిపింది. వాణిజ్య వాహనాల వ్యాపారం, దాని సంబంధిత పెట్టుబడులు ఒక సంస్థగాబీ ప్రయాణికుల వాహనాల (పీవీలు) వ్యాపారాలు, ఈవీలు (విద్యుత్ వాహనాలు), జేఎల్‌ఆర్ (జాగ్వార్ ల్యాండ్ రోవర్), దాని సంబంధిత పెట్టుబడులు మరొక సంస్థగా విడదీయాలనుకుంటున్నట్లు ఎక్స్ఛేంజీలకు టాటా మోటార్స్ సమాచారమిచ్చింది. ఎన్‌సీఎల్‌టీ స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్ కింద ఈ విభజన ప్రక్రియ జరుగుతుందని, టాటా మోటార్స్ వాటాదార్లందరికీ ఈ రెండు నమోదిత సంస్థల్లో షేర్లు లభిస్తాయని కంపెనీ తెలిపింది. 'ప్రస్తుతం 3 వాహన వ్యాపారాలు స్వతంత్రంగా స్థిరమైన పనితీరు ప్రదర్శిస్తున్నాయి. విభజన ద్వారా విపణిలో ఉన్న అవకాశాలను ఒడిసి పట్టుకునేందుకు, ఆయా విభాగాల్లో దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం లభిస్తుంది. వాటాదార్లు, రుణదాతలు, నియంత్రణ సంస్థల అనుమతులు రావడానికి మరో 12-15 నెలల సమయం పట్టొచ్చు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు......



**ముంబయి :** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపుతున్నాయి. ఉదయం 9:22 గంటల సమయంలో సెన్సెక్స్ 154 పాయింట్ల నష్టంతో 73,717 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 50 పాయింట్లు కుంగి 22,355 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.82.90 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టాటా మోటార్స్, ఎం అండ్ ఎం, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. పవర్‌గ్రిడ్, హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్ అండ్ టీ, యాక్సిస్ బ్యాంక్, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలు మిశ్రమంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 82.66 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.564.06 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.3,542.87 కోట్ల స్టాక్స్‌ను కొనుగోలు చేశారు.

## కొత్త శిఖరాలకు సూచీలు..

### స్పెషల్ ట్రేడింగ్‌లోనూ లాభాల్లో స్టాక్ మార్కెట్లు



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం జరిగిన స్పెషల్ ట్రేడింగ్‌లోనూ ఆల్‌టైమ్ హై రికార్డులను సృష్టించాయి. ఉదయం, మధ్యాహ్నం వేర్వేరుగా చేపట్టిన రెండు సెషన్లలో సూచీలు చివరకు లాభాల్లోనే ముగిశాయి. కాగా, ప్రైమరీ (పీఆర్) సైట్‌లో వైఫల్యం లేదా పెను అంతరాయం ఏర్పడినప్పుడు దాన్ని ఎదుర్కొనే సంసిద్ధతను పరీక్షించడానికి అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)ల్లో ఈ ప్రత్యేక ట్రేడింగ్ సెషన్లను చేపట్టారు. వీటిలో భాగంగానే ప్రైమరీ సైట్ నుంచి డిజాస్టర్ రికవరీ (డీఆర్) సైట్‌కు స్పెషల్ లైవ్ ట్రేడింగ్‌ను మార్చి టెస్ట్ చేశారు. తొలి సెషన్‌లో భాగంగా ప్రైమరీ (పీఆర్) సైట్‌లో ఉదయం 9:15 గంటలకు ప్రత్యేక ట్రేడింగ్ ఆరంభమైంది. 45 నిమిషాలపాటు సాగిన ఈ ట్రేడింగ్ 10 గంటలకు ముగిసింది. ఈ క్రమంలో బీఎస్‌ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 114.91 పాయింట్లు లేదా 0.16 శాతం ఎగిసి 73,860.26 వద్ద నిలిచింది.

### వడ్డీ రేటు మారినా దిగుల్లేదు..

## ఇలా చేస్తే 'సమృద్ధి'గా ప్రయోజనం

దీనిలో డబ్బులను ఆడబిడ్డకు 18ఏళ్లు వచ్చిన తర్వాత పాక్షిక ఉపసంహారణకు అనుమతి ఉంటుంది. ఆడబిల్ల వయసు 21 ఏళ్లు నిండిన తర్వాత ఇది మెచ్యూరిటీ సాధిస్తుంది. అయితే దీని వడ్డీరేటు ప్రతి త్రైమాసికానికి మారుతుంటుంది. ప్రస్తుత జనవరి- మార్చి త్రైమాసికానికి వడ్డీ రేటు 8.2శాతం ఉంటుంది. అయితే మారుతున్న వడ్డీ రేటుతో సంబంధం లేకుండా మనకు స్థిరమైన రాబడి దీనిలో పొందొచ్చు. అదెలాగో ఇప్పుడు చూద్దాం. ఆడబిడ్డల సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం సుకన్య సమృద్ధి యోజన(ఎస్ఎస్‌వై). దీనిలో పెట్టుబడి, రాబడిపై ఎటువంటి పన్నులు ఉండవు. పుట్టిన తేదీ నుంచి 10ఏళ్ల లోపు ఆడబిడ్డల పేరు మీద ఈ ఖాతాను ప్రారంభించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం దీనిపై వడ్డీ రేటు 8.2శాతంగా ఉంది. దీనిని ఖాతా ప్రారంభించిన నాటి నుంచి 15ఏళ్లపాటు డబ్బులు కట్టాల్సి ఉంటుంది. ఏడాది రూ. 250 నుంచి రూ. 1.5లక్షల వరకూ పెట్టుబడి పెట్టొచ్చు. దీనిలో డబ్బులను ఆడబిడ్డకు 18ఏళ్లు వచ్చిన తర్వాత పాక్షిక ఉపసంహారణకు అనుమతి ఉంటుంది. ఆడబిల్ల వయసు 21 ఏళ్లు నిండిన తర్వాత ఇది మెచ్యూరిటీ సాధిస్తుంది. అయితే దీని వడ్డీరేటు ప్రతి త్రైమాసికానికి మారుతుంటుంది. ప్రస్తుత జనవరి- మార్చి త్రైమాసికానికి వడ్డీ రేటు 8.2శాతం ఉ



ంటుంది. అయితే మారుతున్న వడ్డీ రేటుతో సంబంధం లేకుండా మనకు స్థిరమైన రాబడి దీనిలో పొందొచ్చు. అదెలాగో ఇప్పుడు చూద్దాం. సుకన్య సమృద్ధి యోజన లెక్క ఇలా.. ముందుగా, సుకన్య సమృద్ధి యోజన వడ్డీ రేటు ఎలా లెక్కిస్తారో అర్థం చేసుకుందాం. కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికంలో చిన్న పొదుపు పథకాల రేట్లను సవరిస్తుంది. అందులో భాగంగానే సుకన్య సమృద్ధి యోజన వడ్డీ రేటు పెట్టుబడి మొత్తం కాలానికి నిర్ణయించబడదు. ఇది ప్రతి త్రైమాసికంలో కేంద్ర ప్రకటించే వడ్డీ రేటును పొందుతుంది. కాబట్టి వడ్డీ తగ్గితే ఆ త్రైమాసికంలో రాబడి తగ్గుతుంది. వడ్డీ పెరిగితే ఆ త్రైమాసికంలో రాబడి పెరుగుతుంది.

## ఇలా చేస్తే ఆదాయ పన్ను చెల్లింపులను ఆదా చేసుకోవచ్చు!



ఆర్థిక సంవత్సరం ముగుస్తోందంటే చాలు.. చాలామంది పన్ను ఆదాసహా ట్యాక్స్ ప్లానింగ్‌పై దృష్టి పెడుతారు. కొత్త, పాత పన్నుల విధానాలు వచ్చినప్పటికీ సెక్షన్ 80సీ విషయంలో ఎప్పటికీ కొంత సందిగ్ధతతోపాటు ఆప్షన్స్ విషయంలో క్లారిటీ కోసం ఎదురుచూస్తూనే ఉంటారు. ప్రజల్లో పొదుపు అలవాట్లను పెంచడానికి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోగల పన్ను రాయితీ విధానమే సెక్షన్ 80సీ. దీని కిందగల పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేయడం వల్ల ఏటా గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా పన్ను చెల్లింపులను ఆదా చేసుకోవచ్చు. కానీ పాత పన్నుల విధానాన్ని ఎంపిక చేసుకున్నవాళ్లకే ఈ ప్రయోజనం అందుతుంది.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)**

పీపీఎఫ్ అనేది ఓ స్మాల్ సేవింగ్స్ పెట్టుబడి విధానం. కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండటంతో ఇది చాలా సేఫ్. ఇతర పన్ను సాధనాలతో పోల్చితే దీనికి లాకిన్ పీరియడ్ చాలా ఎక్కువ. అయితే ఏడో సంవత్సరం తర్వాత కొద్ది మొత్తాన్ని మన కార్పస్ నుంచి విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. మనం పొందే వడ్డీపైనా ఎలాంటి పన్నూ ఉండదు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)**

ఇదొక కేంద్ర ప్రభుత్వ స్పాన్సర్డ్ సేవింగ్స్ ప్రోగ్రాం. ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఇన్వెస్ట్‌మెంట్ ఛాయిస్. అయితే ప్రభుత్వం దీనికి ఒక నిర్దిష్టమైన వడ్డీరేటును నిర్ణయిస్తుంది. ఎన్ఎస్‌సీ కింద ఇన్వెస్ట్ చేసినప్పుడు ట్యాక్స్ డిడక్షన్ లభిస్తుంది. దీనికి కూడా ఐదేండ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే ఈ పథకం కింద లభించే వడ్డీపై మాత్రం ట్యాక్స్ ఉంటుంది. మన శ్లాబ్స్‌కు తగ్గట్టు పన్ను పడుతుందని గమనించాలి.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

ఇదో సులువైన పన్ను తగ్గింపు సాధనం. కానీ లాకిన్ పీరియడ్ ఉంటుంది. గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా పన్ను ప్రయోజనం పొందవచ్చు. ఇక బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) సురక్షితమన్న విషయం తెలిసిందే.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం**

ఇది సీనియర్ సిటిజన్లకు వర్తిస్తున్న పన్ను విధానం. 60 ఏండ్లకు పైబడినవాళ్లకు మాత్రమే ఇందులో ఇన్వెస్ట్ చేసే వీలున్నది. ఐదేండ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది.

# బీహార్‌ను భ్రష్టు పట్టించిన లాలూ



బెట్టియా(బీహార్): ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబం బీహార్ పాలిట మహాపరాధులుగా ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. లాలూ ప్రసాద్ సాగించిన దశాబ్ద కాల పాలనలో బీహార్ ఆటవిక రాజ్యంగా మారిందని మోడీ ఆరోపించారు. పశ్చిమ చంపారన్ జిల్లాలోని బెట్టియాలో బుధవారం ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్‌జెడి-కాంగ్రెస్ దుష్పరిపాలనలో బీహార్‌కు చెందిన యువజనులు పెద్దసంఖ్యలో వలసలు పోవలసి వచ్చిందని ఆయన చెప్పారు. ఎన్‌డిఏ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితి మెరుగుపడడం మొదలైందని ఆయన చెప్పారు.

వారి దుష్పరిపాలనతో ఒక తరం మొత్తం నష్టపోయిందని, పెద్ద సంఖ్యలో యువజనులు వలసలు పోయారని, కాని ఒకే ఒక్క కుటుంబం వృద్ధి చెందిందని మోడీ ఆరోపించారు. కుటుంబం లేనందు వల్లనే మోడీ వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడుతున్నారంటూ లాలూ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ జయప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, బాబాసాహెబ్ అంబేద్కర్, కర్పూరీ ఠాకూర్ వంటి మహానేతలుఇప్పుడు జీవించి ఉంటే సొంత కుటుంబాలను ప్రోత్సహించనందుకు వారిపైన కూడా ఇలాంటి వ్యక్తులు(లాలూ) దాడి చేసి ఉండేవారని మోడీ వ్యాఖ్యానించారు. తనకు కుటుంబం లేకపోవడమే వారికి అక్కసుగా ఉన్నట్లుందని, తనకు మాత్రం యావద్దేశం తన కుటుంబమేనని మోడీ అన్నారు. ఈరోజు దేశమంతా మోడీ కా పరివార్‌గా భావిస్తోందని ఆయన చెప్పారు. తమిళనాడుకు చెందిన డిఎంకె ఎంపి ఎ రాజా వివాదాస్పద వ్యఖ్యలను పరోక్షంగా ప్రస్తావిస్తూ & వాల్మీకి మహర్షి నడయాడిన పవిత్ర భూమి ఈ చంపారన్. ఈ గడ్డపైనే సీతమ్మవారు ఆశ్రయం పొంది లవకుశులకు జన్మనిచ్చారు. ఇండియా కూటమి పార్టీలు శ్రీరాముడికి చేస్తున్న అవమానాలను ఇక్కడి ప్రజలు క్షమించరు. మ సంస్కృతి సంప్రదాయాలపై జరుగుతున్న దాడులను ఎవరు ప్రోత్సహిస్తున్నారో కూడా ప్రజలు గమనిస్తున్నారు అని మోడీ తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ కూటమికి 400కు పైగా స్థానాలు దక్కుతాయని ఆయన పునరుద్ఘాటించారు. భారత్‌ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా తయారుచేసేందుకు, ప్రజలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ప్రజలు తమ కూటమిని గెలిపించాల్సిన అవసరం ఉందని మోడీ పిలుపునిచ్చారు.

## బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారు.. తిరుపతిని రాజధానిగా ప్రకటించండి : చింతా మోహన్



ఏపీ రాజధాని అంశంలో ఇప్పటికీ ప్రజలు అయోమయంలోనే ఉన్నారు. అధికార వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులను కొనసాగిస్తామని అధికారిక వైసీపీ చెబుతూంటే.. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని టీడీపీ డిమాండ్ చేస్తుంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరికీ ఆమోదయోగ్యంగా తిరుపతిని ఏపీ రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

70 ఏండ్ల క్రితం మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయినప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి తిరుపతిని రాజధాని చేయాలని ఎన్జీ రంగా ఆనాడే ప్రతిపాదించారని చింతామోహన్ గుర్తుచేశారు. కానీ అప్పట్లో కర్నూలును రాజధానిగా చేశారని అన్నారు. ఆ తర్వాత దాన్ని కూడా మార్చేశారని తెలిపారు. ఈ 70 ఏండ్లలో ఏపీ రాజధానిని ఐదు సార్లు మార్చేశారని అన్నారు. తిరుపతిలో అనేక మౌళిక వసతులు ఉన్నాయని.. దాన్నే రాజధానిగా ప్రకటిస్తే ఆమోదయోగ్యంగా ఉంటుందని అన్నారు.

తిరుపతిలో ఏర్పేడు నుంచి రాపూరు దాకా లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని.. ఇక్కడ అయితే రైతులకు పరిహారం కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఖండలేరు వల్ల నీటి కొదవ కూడా లేదని తెలిపారు. హైదరాబాద్ కంటే కూడా తిరుపతిలో మంచి వాతావరణం ఉందని.. ఏడు విశ్వవిద్యాలయాలు, ఏడు జాతీయ రహదారులతో అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు.

అందుకే ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలోనూ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా తిరుపతిని ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కోరామని చింతా మోహన్ తెలిపారు. తిరుపతి రాజధాని అవుతుందని బ్రహ్మం గారు 300 ఏండ్ల క్రితమే చెప్పారని అన్నారు. బ్రహ్మంగారు చెప్పినవన్నీ జరిగాయని.. ఇది కూడా జరుగుతుందని వ్యాఖ్యానించారు. తిరుపతిని ఏపీ రాజధాని చేయాలని చింతా మోహన్ కోరడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ ఆయన ఇలాంటి వ్యాఖ్యలే చేశారు.

## నేడు కాశ్మీర్ కు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ గురువారం శ్రీనగర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించి, బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. పూర్వపు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హక్కులు సమకూర్చిన రాజ్యాంగం 370 ఆర్టికల్‌లోని నిబంధనలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తరువాత ప్రధాని మోడీ తొలిసారిగా కాశ్మీర్‌ను సందర్శించనున్నారు. అధికార ప్రకటన ప్రకారం, మోడీ శ్రీనగర్ బక్షీ స్టేడియంలో 'వికసిత్ భారత్, వికసిత్ జమ్మూ కాశ్మీర్' కార్యక్రమానికి హాజరు కానున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంలో వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు సుమారు రూ. 5000 కోట్లు విలువ చేసే పథకాలను మోడీ ప్రారంభిస్తారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతోను, జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించాలని ప్రతిపక్షాలు కోరుతుండడంతోను ప్రధాని జరపనున్న పర్యటన రాజకీయ ప్రాముఖ్యం సంతరించుకుంటున్నది. ఈ అంశంపై మోడీ ఏమి చెబుతారోనని జనం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. బిజెపి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దు చేసి, పూర్వపు రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్, లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం విదితమే. 'స్వదేశ్ దర్శన్', 'ప్రషాద్' (పిల్‌గ్రిమేజ్ రిజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్ , హెరిటేజ్ ఆగ్‌మెంటేషన్ డ్రైవ్) పథకాల కింద రూ. 1400 కోట్లకు పైగా విలువ చేసే పర్యాటక రంగానికి సంబంధించిన దేశవ్యాప్త ప్రాజెక్టులను మోడీ ప్రారంభిస్తారని అధికార ప్రకటన తెలిపింది. శ్రీనగర్‌లోని హజ్రత్‌బల్ మందిరం సమీకృత అభివృద్ధి ప్రాజెక్ట్ కూడా వాటిలో ఉన్నది. జమ్మూ కాశ్మీర్‌లో కొత్తగా ఎంపిక చేసిన సుమారు వెయ్యి మంది ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ నియామక పత్రాలు అందజేస్తారని, మహిళా విజేతలు, రైతులు, పారిశ్రామికవేత్తలతో సహా వివిధ కేంద్ర పథకాల లబ్ధిదారులతో ఆయన ఇష్టాగోష్ఠి సాగిస్తారని ఆ ప్రకటన వివరించింది.

## జగన్ సర్కార్‌కు హైకోర్టులో...

## బిగ్ షాక్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. కేంద్రం, రాష్ట్రం నిధులు జమ చేయకుండా చేసినట్లు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది ధర్మాసనం. కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కోసం జమచేయాల్సిన రూ. 75 కోట్లు సొమ్ము ఎక్కడని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. గన్నవరంలో నూతన కోర్టు భవన నిర్మాణాన్ని చేపట్టాలని, పాత భవనానికి మరమ్మత్తులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని గన్నవరానికి చెందిన దేవిరెడ్డి రాజశేఖరరెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. విచారణ సమయంలో ప్రభుత్వం తీరును తీవ్రంగా తప్పుపట్టింది. రూ. 30 కోట్లు నిధులు జమ చేయకుండా చేసినట్లు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది ధర్మాసనం. వెంటనే స్పందించిన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సుమన్.. హైకోర్టు బిల్లులు అప్‌లోడ్ చేస్తే సొమ్ము వెంటనే జమ అవుతుందని వివరించారు. అయితే, గత విచారణ సందర్భంగా సొమ్మును జమ చేసినట్లు ప్రభుత్వం చెప్పింది. ఆ విషయాన్ని ప్రస్తావించిన ధర్మాసనం.. ప్రభుత్వం తీరును తప్పుపట్టింది. ఇదిలా ఉంటే.. కేంద్ర ప్రభుత్వం రూ. 45 కోట్ల నిధులు ఇచ్చిందని.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది జూపూడీ యజ్ఞదత్ హైకోర్టుకు తెలియజేశారు. రూ. 45 కోట్లు మరో గంటలో ఖాతాలో జమ అవుతాయని ఏజీ తెలిపారు. 15 రోజుల్లో రాష్ట్ర వాటా రూ. 30 కోట్లు జమ అవుతాయని వివరణ ఇచ్చారు.




# జల వనరులకు మహర్దశ!

## పూడికతీతకు సర్కారు రెడీ



- చెరువుల పునరుద్ధరణపై రేవంత్ ప్రభుత్వం దృష్టి
- ఏప్రిల్ నుంచి పూడికతీత పనులు ప్రారంభం
- జిల్లాల వారీగా మొదలైన సర్వే
- **5 నుంచి 10వేల ఎకరాలకు నీరందించే వాటికే ప్రాధాన్యం**
- తొలిదశ చేపట్టే పనులకు సన్నాహాలు
- చెరువుల లిస్ట్ రెడీ చేస్తున్న ఇరిగేషన్ శాఖ

**హైదరాబాద్:** రాష్ట్రంలోని చెటరువుల్లో మిషన్ కాకతీయ కింద 27, 627 చెరువుల పూడిక తీయడంతో 25 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగింది. అయితే.. మిగతా వేలాది చెరువుల పూడిక తీయాల్సి ఉంది. 1956లో 70 వేల చెరువులున్నట్లు అధికారిక నివేదిక ఉండగా ఈ చెరువుల్లో కాకతీయులు నిర్మించినవి అధికంగా ఉన్నాయి. కళ్యాణ చాళుక్యులు, ఆసఫ్ జాహీలు, నిజాంలు నిర్మించిన చెరువులు కూడా ఉన్నాయి. అయితే.. 70 వేల చెరువుల్లో ప్రస్తుతం తెలంగాణలో 46, 531 చెరువులున్నాయి. వీటిలో పట్టణ ప్రాంత చెరువులు మినహా.. వ్యవసాయ యోగ్యమైన చెరువుల పూడిక తీయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

**12 వందల గొలుసుకట్టు చెరువులు..**

ఈ చెరువుల్లో క్రీ.శ. 1323 వరకు కాకతీయులు నిర్మించిన 12 వందల గొలుసు కట్టు చెరువులు కూడా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మెదక్ 7,941. మహబూబ్ నగర్ 7,480,కరీంనగర్ 5,939, వరంగల్ 5,839, నల్గొండ 4,762, ఖమ్మం 4,517, ఆదిలాబాద్ 3,951, నిజామాబాద్ 3,251, రంగారెడ్డి 2,851 చెరువులు ఉన్నాయి. వీటిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చెరువులను మొదటి దశలో పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలిదశలో 5 నుంచి 10వేల ఎకరాలకు సాగునీరు అందించే చెరువుల కట్టల బలోపేతం, పూడిక తీత, తూముల పునర్ నిర్మాణం చెయనున్నట్లు అధికారులు తెలిపారు.

**పర్యాటక ప్రాంతాలుగా చెరువులు**

రాష్ట్రంలో అత్యంత చారిత్రిక ప్రాధాన్యం గల చెరువులను పునరుద్ధరించి.. చెరువుల్లో బోటింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించింది. చెరువుల దగ్గర నిర్మించిన రాజుల చరిత్రను తెలిపే బోర్డులు, పురావస్తు ప్రాధాన్యతలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ప్రాచీన చెరువుల్లో క్రీస్తు పూర్వం నాటి శాతవాహన రాజులు నిర్మించినవు కూడా ఉన్నాయి. అలాగే సహజసిద్ధంగా ఏర్పడి ఆదిమానవుల ఆవాసాలుగా నిలిచిన ప్రాధాన్యం గల చెరువులు కూడా ఉన్నాయి.

**స్వాగతిస్తున్నాం**

చెరువుల పునరుద్ధరణ అనివార్యమని రిటైడ్ ఇంజనీర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. నిజాం కాలంలో 244 టీఎంసీల నీరు చెరువుల ద్వారనే వ్యవసాయానికి అందేదని తెలిపారు. అయితే.. 1956 లెక్కల అనంతరం ప్రస్తుతం కబ్జాలకు గురికాగా మిగిలిన చెరువులనైనా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం కావడంపై ఆయన స్వాగతం తెలిపారు. వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరమైన చెరువుల పునరుద్ధరణతో తెలంగాణ సస్యశ్యామలమయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

## 18 నుంచి టెన్త్ ఎగ్జామ్స్ - స్కూళ్లకు చేరిన హాల్ టిక్కెట్స్

హైదరాబాద్: తెలంగాణలో పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు రేపు విడుదల కానున్నాయి. ఈ నెల 18వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రింటెడ్ హాల్ టికెట్లను స్కూళ్లకు అధికారులు పంపించారు. అలాగే స్కూళ్ల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్ నుంచి విద్యార్థులు నేరుగా హాల్టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. ఈ పరీక్షల కోసం 2,676 సెంటర్లను ఏర్పాటు చేయగా.. 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరవనున్నారు. పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. ఇక టెన్త్ పరీక్షలలోనూ నిమిషం నిబంధనలో మార్పు చేశారు.. గ్రేస్ పిరియడ్ ను అయిదు నిమిషాలకు పెంచారు.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇదే..**

మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ)
మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)



మార్చి 23: మ్యాథమెటిక్స్
మార్చి 26: సైన్స్ పేపర్ -1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ -2(బయాలజీ)
మార్చి 30: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఏప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

# ఓల్డ్ సిటీకి నయా రూట్!

## మెట్రో పనులకు రేవంత్ శంకుస్థాపన

హైదరాబాద్: పాతబస్తీకి మెట్రో సేవల విస్తరణపై తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో మెట్రో అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఎల్ అండ్ టీ, హెచ్ఎంఆర్ఎల్ అధికారులు ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మధ్య మెట్రో రైలు కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల మేర పాతబస్తీ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మార్గంలో సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, షంషీర్ గంజ్, ఫలక్‌నుమా ప్రాంతాల్లో మెట్రోస్టేషన్లు నిర్మిస్తారు. ఈ మార్గంలో 103 మతపరమైన నిర్మాణాలున్నాయని, మెట్రో విస్తరణలో భాగంగా వీటిని తొలగించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ఎక్కువగా కట్టడాలను కూల్చకుండా 80 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేసి ఈ మార్గంలో మెట్రో పనులు ప్రారంభించాలని ప్రణాళికలు సిద్ధంచేశారు. ఈ మేరకు ప్లాన్‌రెడీ అయినట్టు తెలుస్తోంది.

**రేవంత్ చేతుల మీదుగా శంకుస్థాపన**

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు పనులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 7వ తేదీన ఫలక్‌నుమాలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రోరైలు పొడిగించేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే.. భూసేకరణలో సమస్యలు తలెత్తడంతో ఆ ప్రక్రియను అప్పట్లో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజాగా.. భూసేకరణ సమస్యలు పూర్తి చేసి మెట్రో విస్తరణ పనులు మొదలు పెట్టేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) సిద్ధమైంది.

## నవీన్ పట్నాయక్ బీజేడీతో బీజేపీ పొత్తు..?

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఉన్న ఒడిశా లో బిజూ జనతాదళ్ తో పొత్తులకు బీజేపీ పావులు కదుపుతోందా? ఇరుపార్టీల మధ్య పొత్తుకు అవకాశాలు ఉన్నాయా? అవుననే పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒడిశాలో 21 లోక్‌సభ స్థానాలు ఉండగా, 2019 ఎన్నికల్లో బీజేడీ 12 సీట్లు, బీజేపీ 8 సీట్లు గెలుచుకోగా, ఒక సీటు కాంగ్రెస్ గెలుచుకుంది. ఈసారి కూడా బీజేడీ, బీజేపీ మధ్య నువ్వా-నేనా అనే రీతిలో పోటీ ఉంటుందని, బీజేడీ 11, బేజీపీ 10 సీట్లు గెలుచుకునే అవకాశాలున్నాయని సర్వేలు అంచనా వేస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఒడిశాలో పర్యటన సందర్భంగా రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను బలంగా చెప్పారు. వికసిత్ భారత్, ఆత్మ నిర్భర్ భారత్‌కు గేట్‌వేగా ఒడిశాను తీర్చిదిద్దేందుకు బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒడిశాలో గత పదేళ్లుగా కేంద్ర భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. రాష్ట్రంలోని ఒక్క పెట్రో కెమికల్ సెక్టార్‌లోనే రూ. 2 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టడం అంటే రాష్ట్ర యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడమేనని చెప్పారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com